


దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com


సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 173 | ది. 12-9-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 173 | Date : 12-9-2025 | Friday | Pages : 8 | Rs.1/- |



## ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు

### రేపు ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి



**అమరావతి,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. గన్నవరం విమానాశ్రయం నుంచి సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీ వెళ్లారు. రేపు ఢిల్లీలో ఉప రాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతికి తిరుగు ప్రయాణం అవుతారు.

## అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మోడీ



**న్యూఢిల్లీ , సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనపై సోషల్ మీడియాలో ఓ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది. ఆయన సుదీర్ఘ పాలనా కాలాన్ని ఇతర దేశాల్లోని రాజకీయ స్థిరత్వంతో పోలుస్తూ ఈ పోస్ట్‌ను రూపొందించారు. భారతదేశంలో 11 ఏళ్లుగా నరేంద్ర మోదీ స్థిరంగా ప్రధానమంత్రిగా కొనసాగుతుండగా, ఇదే సమయంలో ప్రపంచంలోని అనేక ప్రధాన దేశాల్లో ప్రభుత్వాధినేతలు తరచూ మారిపోయారని ఇందులో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న వివరాల ప్రకారం గత 11 ఏళ్లలో నేపాల్‌లో 9 మంది, యూకేలో ఆరుగురు, పాకిస్థాన్‌లో ఐదుగురు ప్రధానులు మారారు. అలాగే జపాన్‌లో ముగ్గురు, అమెరికాలో నలుగురు అధ్యక్షులు, శ్రీలంకలో నలుగురు దేశాధినేతలు మారారని ఆ పోస్ట్‌లో వివరించారు. ఈ పోస్ట్‌లోని లెక్కలను పరిశీలిస్తే కొన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వాల మార్పు సంఖ్య దాదాపుగా సరైనదే అయినా, కొందరు నేతలు ఒకటి కంటే ఎక్కువసార్లు పదవులు చేపట్టారు. ఉదాహరణకు, నేపాల్‌లో 9 సార్లు ప్రభుత్వాలు మారినప్పటికీ, ప్రధానులుగా పనిచేసింది నలుగురే. వారిలో ప్రచండ, షేర్ బహదూర్ దేవ్‌బా మూడేసి సార్లు ప్రధాని అయ్యారు. పాకిస్థాన్‌లో ఆపద్ధర్మ ప్రధానులతో కలిపి ఏడుగురు మారారు. ఇక యూకేలో డేవిడ్ కామెరాన్ నుంచి ప్రస్తుత ప్రధాని కీర్ స్టార్మర్ వరకు ఆరుగురు ప్రధానులు మారారు. జపాన్‌లో షింజో అబే సహా నలుగురు, శ్రీలంకలో ఐదుగురు, అమెరికాలో బరాక్ ఒబామా, డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్ ముగ్గురు అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇక, ఈ పోస్ట్‌లో ప్రస్తావించినట్లు ప్రధాని మోదీ ప్రజాదరణ ఇప్పటికీ 70 శాతానికి పైగా ఉందన్న ప్రచారంలో వాస్తవం ఉందని తేలింది. అమెరికాకు చెందిన బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' ఈ ఏడాది జూలైలో నిర్వహించిన సర్వేలో, నరేంద్ర మోదీ 75 శాతం అప్రూవల్ రేటింగ్‌తో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మొదటి స్థానంలో నిలిచారు.

## ఇచ్చిన ప్రతీ మాటకు కట్టుబడి ఉన్నాం.. మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలబడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. గురువారం మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసంలో ఈనెల 15 తేదీన కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తదితరులతో కలిసి సమీక్షించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. అందుకే స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లను బీసీల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం అడ్డుకుంటుందని సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో సాధించామని అన్నారు. ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని ఈ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించారు.

# ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకం

## జిల్లాల కొత్త కలెక్టర్లతో సిఎం చంద్రబాబు

- నా ఆలోచనలు, అంచనాలు అందుకోండి... బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వండి
- సిఎం అంటే కామన్ మ్యాన్ అని చెపుతున్నా... మీరూ అదే పాటించండి
- అన్నింటికీ రూల్స్ కాదు... మానవీయ కోణంలో పనిచేయండి
- ఫేక్ ప్రచారాలు పెనుసవాల్... రియల్ టైంలో మీరు స్పందించాలి



**అమరావతి,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎం మాట్లాడారు. సమర్థవంతమైన పాలన అందించే విషయంలో వారికి దిశా నిర్దేశం చేశారు. 360 డిగ్రీల్లో పనితీరు పరిశీలించి మీకు కలెక్టర్లుగా అవకాశం ఇచ్చాను...నా ఆలోచనలు, అంచనాలు అందుకోండి...బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వండి అని సిఎం సూచించారు. సిఎం అంటే కామన్ మ్యాన్ అని నేను చెపుతున్నా... మీరూ అదే పాటించండి... ప్రజలకు అందుబాటులో ఉండండి.... నిత్యం వారితో మమేకం అవ్వండి... అన్నింటికీ రూల్స్ కాదు... మానవీయ కోణంలో పనిచేయండి. అప్పుడే మీకు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అని సిఎం అన్నారు.

**ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలి..** కలెక్టర్లుగా పోస్టింగులు ఇస్తున్న సందర్భంగా సిఎం మాట్లాడుతూ" నేను 1995లో మొదటి సారి సిఎం అయ్యాను. 30 ఏళ్లలో 15 ఏళు సిఎంగా ఉన్నాను. ఎంతో మంది అధికారులను నియమించాను. చాలా మందితో పనిచేయించుకున్నాను. అయితే ఈ సారి కలెక్టర్లకు పోస్టింగ్ ల విషయంలో మరింత గట్టి కసరత్తు నిర్వహించాను. గతంలో ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. దీనికి కారణం ఉంది. అనేక సమస్యల మధ్య ఏడాది క్రితం మనం పాలన ప్రారంభించాం. ప్రజలు మాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాటిని తీర్చాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వీటిని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే కలెక్టర్లే కీలకం. మీ పనితీరే ప్రభుత్వానికి విజయాలను తెచ్చి పెడుతుంది. 1995లో తొలి సారి సిఎంగా ఉన్నప్పుడు చాలా ధృడంగా, కఠినంగా ఉండేవాడిని. ఫైల్స్ క్లియరెన్స్ వంటి కార్యక్రమాలతో అధికారులను పరుగులు పెట్టించేవాడిని. పని విషయంలో ఎక్కడా రాజీ ఉండేది కాదు. ఆ పనితీరు అధికారులకు, ఉద్యోగులకు కొంత కష్టంగా అనిపించినా ప్రగతిలో మార్పు కనిపించింది. అభివృద్ధి వేగవంతం అయ్యింది. అదొక్కటే కాదు... ఎప్పుడు విపత్తు ఉన్నా అధికారులకంటే ముందు నేను వెళ్లే వాడిని... తుఫాన్లు, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు ముందు నేనే వెళ్లే వాడిని. విశాఖలో హుద్ హుద్ సమయంలో ఫ్లైట్ కూడా వెళ్లని పరిస్థితుల్లో ముందుగా వెళ్లి 10 రోజులు అక్కడే ఉన్నాను. ఇలాంటి చర్యల వల్ల ప్రజలకు ఆందోళన పోతుంది. ప్రభుత్వం సాయం చేస్తుంది అనే నమ్మకం కలుగుతుంది. స్పందించే ప్రభుత్వంగా అంతా గుర్తిస్తారు. అధికారంలో రిస్క్ ఉంటుంది. లీడర్స్ అనే వాళ్లు రిస్క్ తీసుకోవాలి అప్పుడే ఫలితాలు వస్తాయి. ఫ్యాక్షన్, నక్సలిజం, మత ఘర్షణల విషయంలో సమర్థులైన అధికారులకు స్వేచ్ఛనిచ్చి పనిచేయించాను. దీంతో ఫలితాలు వచ్చాయి. అధికారుల సహకారం, సమన్వయం, మంచి టీంతోనే నేను ఫలితాలు సాధించాను" అని చంద్రబాబు నాయుడు అన్నారు

**ఇతర జిల్లాలతో పోటీ పడండి..** "మీ నిర్ణయాలు క్రియేటివ్ గా, ఇన్నోవేటివ్ గా ఉండాలి... కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకో వాలి... ప్రతి దానికీ డబ్బులు లేవు అని కూర్చుంటే పని అవ్వదు. నేను అన్ని రాష్ట్రాల కంటే ఏపీ నెంబర్ 1 గా ఉండాలి అని అందరితో పోటీ పడుతుం టా.... మీరు కూడా అన్ని జిల్లాల కంటే ముందు ఉండాలని ఇతర జిల్లాలతో పోటీ పడాలి. ముందుండాలి అనే కసి, పట్టుదల మీకు కనిపించాలి. అసత్యాలు ప్రచారం చేసే మీడియా, సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఫస్ట్ అవర్ లోనే మీరు రెస్పాండ్ అవ్వాలి. మనం చేసేది ప్రజల్లోకి వెళ్లాలి.... లేకపోతే అసత్యాలే నిజం అని ప్రజలు నమ్మే అవకాశం ఉంది. కలెక్టర్ అనేది అధికారం కాదు. అహంకారం, ఈగోలు వద్దు.... కామన్ మ్యాన్ గా ఉండాలి" అని సిఎం అన్నారు.

**మీరే నాం టీమ్..** "కలెక్టర్ గా పనిచేయడం అంటే మీకు మంచి గుర్తింపు వస్తుంది. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడానికి మంచి అవకాశం కలెక్టర్ ఉద్యోగం. మీరు క్షేత్ర స్థాయిలో పనిచేస్తే ప్రతిదానిలో మార్పు చూపించవచ్చు. సాంఘీక సంక్షేమ హాస్టల్ కు వెళ్లి వసతులు చూడండి. ప్రభుత్వ ఆస్తులు రక్షించడంలో మీరే కీలకం. నాడు హైదరాబాద్ లో ఒక అధికారి ఉండే వారు... ఆయనకు పూర్తి అధికారాలు ఇచ్చాను. దీంతో ల్యాండ్ మాఫియాకు చెక్ పెట్టారు. కబ్జాదారులపై ఉక్కుపాదం మోపారు. ఒక తాహసీల్దారు బదిలీ అయితే కొత్తగా వచ్చే వాళ్లు.... ల్యాండ్ రికార్డులు అప్పగించడమే కాదు....క్షేత్ర స్థాయికి వెళ్లి ప్రభుత్వ ఆస్తులు చూపించి వాటి రక్షణ అంశాలు వివరించి బాధ్యతలు అప్పగించే వారు. ఆ స్థాయిలో పనిచేశాం కాబట్టే నాడు ఫలితాలు చూపించాం. కలెక్టర్లుగా మీరు బాధ్యతగా, పారదర్శకంగా ఉంటే... మీ కింది అధికారులు కూడా వాటిని పాటిస్తారు. మీరు వారిలో స్ఫూర్తి నింపాలి. జిల్లా కలెక్టర్ల ఎంపికలో నాకున్న అవకాశాల్లో మీరే బెస్ట్ ఆప్షన్స్ అని సెలక్ట్ చేశాను, మీరు బెస్ట్ ఫెర్మామెన్స్ చూపాలి. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్న నా టీం మీరే. పనిచేస్తే ప్రోత్సహిస్తా.....ఆశించిన ఫలితాలు రాకపోతే మాత్రం క్యారీ చెయ్యను. ఇదే సమయంలో నేను పొలిటికల్ గవర్నెన్స్ అని చెపుతున్నా. ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పిన దాంట్లో మంచి చెడు చూడండి...ప్రజలకు ఉపయోగపడేది అయితే మానవీయ కోణంలో పనిచేయండి.

## కేటీఆర్‌కు అరుదైన గ్లోబల్ గౌరవం

### – న్యూయార్క్‌లో 'గ్రీన్ లీడర్‌షిప్' అవార్డు




**హైదరాబాద్,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్)కు అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. సుస్థిర పాలన, పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన కృషికి గాను ప్రతిష్టాత్మకమైన 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఆయన ఎంపికయ్యారు. ఈ నెల చివరిలో అమెరికాలోని న్యూయార్క్‌లో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవం సెప్టెంబర్ 24న న్యూయార్క్‌లో జరగనున్న 9వ ఎన్.వై.సి. గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్‌లో జరగనుంది. ఈ విషయాన్ని గ్రీన్ మెంటార్స్ సంస్థ అధికారికంగా కేటీఆర్‌కు తెలియజేసింది. "గ్రీన్ మెంటార్స్ తరపున, గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025 గ్రహీతగా మీ ఎంపికను ధృవీకరించడం మాకు ఒక విశేషం" అని వారు తమ లేఖలో పేర్కొన్నారు.

**హైదరాబాద్ హరిత నగరంగా.....** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా కేటీఆర్ తెలంగాణలో అనేక అద్భుతమైన పర్యావరణ కార్యక్రమాలను పర్యవేక్షించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 977 పార్కులను అభివృద్ధి చేసి, 10 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పాటు, 108 లంగ్ స్పేస్‌లు, థీమ్ పార్కులు, రెయిన్ గార్డెన్స్, ల్యాండ్‌స్కేప్ గార్డెన్స్, వర్టికల్ గార్డెన్‌లను ఏర్పాటు చేశారు. సంస్థాగత తోటలు, కాలనీ, వీధి తోటలు, మీడియన్, అవెన్యూ తోటల పెంపకానికి పెద్ద ఎత్తున కృషి చేసి, తెలంగాణ పచ్చదనాన్ని గణనీయంగా పెంచారు. ఈ కార్యక్రమాలతో హైదరాబాద్ పర్యావరణ పాలనలో ఒక ప్రపంచ ఆదర్శంగా నిలిచింది.

**ప్రపంచస్థాయి గుర్తింపు..** ఈ కృషి ఫలితంగా హైదరాబాద్‌కు ప్రతిష్టాత్మకమైన వరల్డ్ గ్రీన్ సిటీస్ అవార్డు లభించింది. అంతేకాకుండా, ఆర్బర్ డే ఫౌండేషన్ మరియు ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ చేత 'ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్'గా గుర్తింపు పొందిన ఏకైక భారతీయ నగరంగా నిలిచింది. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో, కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో పల్లె, పట్టణ ప్రాంతాలలో మొత్తం పచ్చదనం 24% నుంచి 33%కి పెరిగింది. ఈ విజయాలు తెలంగాణను పర్యావరణ పరిరక్షణలో ముందంజలో ఉంచాయి. ఈ గౌరవంతో, కేటీఆర్ సుస్థిర, నివాసయోగ్యమైన నగరాలను సృష్టించడానికి కృషి చేసిన ప్రపంచ నాయకుల జాబితాలో చేరారు.

## హామీలన్నింటిని అమలు చేస్తున్నకూటమి ప్రభుత్వం

- సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ సూపర్ హిట్ గా అమలు చేస్తున్నాం
- అనంతపురంలో నిర్వహించిన "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" సభ విజయవంతం
- ప్రతి పక్ష పార్టీ అక్కస్సుతో చేస్తున్న విమర్శలు, వ్రాస్తున్న కథనాల్లో ఏమాత్రం నిజం లేదు
- రాష్ట సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి



**అమరావతి,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అధికారంలోకి వచ్చిన 16 మాసాల కాల వ్యవధిలోనే సూపర్ హిట్ గా కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన "సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్" సభ విజయవంతం అవ్వడమే కాకుండా సభా ప్రాంగణాన్ని దాటిపోయి దాదాపు 12 కి.మి. వరకు ప్రజలు బారులు తీరి నిల్చుండిపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. అత్యల్ప కావలవ్యవధిలోనే తమ కూటమి ప్రభుత్వం మోగించే విజయదుందుభిని తట్టుకోలేక ప్రధాన ప్రతిపక్ష నాయకులు అక్కస్సుతో చేసే విమర్శలలో ఏమాత్రం నిజం లేదని ఆయన తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉన్న వయస్సును, అనుభవాన్ని గౌరవించకపోగా, వారిపై శాపనార్థాలు పెట్టే విధంగా ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు పర్చకపోగా, అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేయడమే కాకుండా రాష్ట్రం అప్పుల ఊబిలో దింపడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దడంలోనే నాలుగైదు మాసాలు గడిచిపోయాయని, మిగిలిన ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటినీ విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఏ ఒక్క పింఛన్ ను తొలగించలేదని, గతంలో ఉన్న పింఛన్లనే కొనసాగించిందన్నారు. పింఛన్ల రూపేణా గత ప్రభుత్వం మాసానికి రూ.1400 కోట్లు వెచ్చిస్తే తమ ప్రభుత్వం రూ.2,746 కోట్లను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు పొందుతూ భర్తను కోల్పోయిన వితంతువులకు వితంతు పింఛన్లు తమ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా పథకం క్రింద ప్రతి రైతుకు రూ.13 వేలు ఇస్తామన్న గత ప్రభుత్వం కేవలం రూ.7 వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అన్నదాతా సుఖీభవ పథకం క్రింద ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పి తొలి విడత సొమ్మును దాదాపు 47 లక్షల మంది రైతుల ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. ఈ రూ.20 వేలులో రూ.14 వేలు రాష్ట్ర వాటాగా ఇస్తుందని, మిగిలిన రూ.6 వేలను కేంద్ర వాటాగా అందజేయడం జరుగుతుందని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. అమ్మఒడి పథకం క్రింద గత ప్రభుత్వం కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే ఆర్థిక సహాయాన్ని అందజేస్తే తమ ప్రభుత్వం తల్లికి వందనం పథకం క్రింద కుటుంబంలోని విద్యార్థులు అందరికీ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుచున్నదన్నారు. ఈ పథకం క్రింద తమ ప్రభుత్వం దాదాపు 67 లక్షల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు. హామీ ఇచ్చిన విధంగా దీపం-2 పథకం క్రింద దాదాపు కోటి మందికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. స్త్రీ శక్తి పథకం క్రింద దాదాపు 2.6 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద ప్రతి రోజూ దాదాపు 25 లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేయడం జరుగుచున్నదన్నారు. ఇందుకై దాదాపు రూ.2 వేల కోట్లను ప్రభుత్వం భరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే దాదాపు ఆరేడు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలిగే పరిస్థితులను కల్పించడం జరిగిందన్నారు. మెగా డిఎస్సీ ద్వారా 16,672 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ఇప్పటికే దాదాపు 5.50 కోట్లు మంది కి ఆకలి తీర్చడం జరిగిందన్నారు. 2022 లో 17 వైద్య కళాశాలల నిర్మాణాలను రూ.8,480 కోట్లతో ప్రారంభించామని చెప్పుకున్న గత ప్రభుత్వం కేవలం 7 వైద్య కళాశాలల నిర్మాణాలకు సంబందించి మాత్రమే కాంట్రాక్టను కుదుర్చుకోవడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాల కాలవ్యవదిలో కేవలం రూ.1282 కోట్లను మాత్రమే ఖర్చు చేయడం జరిగిందని, అందులో కూడా రూ.689 కోట్లను బకాయిలు పెట్టడం జరిగిందన్నారు. ఈ సొమ్మును కూడా నాబార్డు నుండి అప్పుగా పొంది ప్రభుత్వం పై వడ్డీబారాన్ని మోపడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం 1990 నాటి ఆర్థిక సరళీ కరణ విధానాన్ని అనుసరిస్తూ ప్రభుత్వంపై, ప్రజలపై, విద్యార్థులపై ఎటు వంటి వడ్డీ బారం లేకుండా పిపిపి విధానంలో ఈ వైద్య కళాశాలల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం క్రింద కేవలం 4.50 కోట్లకు మాత్రమే ఆరోగ్య సేవలు అందజేస్తే తమ ప్రభుత్వం ఎన్.టి.ఆర్.వైద్య సేవ పథకం క్రింద దాదాపు 5.10 కోట్లుకు పైబడి ఉచితంగా వైద్య సేవలను అందజేయడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా వేట నిషేదిత సమయంలో మత్స్యకారులకు గత ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే తమ ప్రభుత్వం రూ.20 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నాయీ బ్రహ్మణులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తే తమ ప్రభుత్వం రూ.25 వేలుతో పాటు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందజేయడం జరుగుచున్నదన్నారు. నేతన్న నేస్తం క్రింద చేనేత కార్మికులకు గత ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తే తమ ప్రభుత్వం రూ.24 వేలు ఇవ్వడమే కాకుండా చేతి మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ లకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందజేయడం జరుగుచున్నదన్నారు. గౌడ కులస్తులకు బార్స్, వైన్ షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు.

## 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

**అమరావతి,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** 12 జిల్లాలకు వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఐ. ఏ.ఎస్. లను కలెక్టర్ల గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా కు ప్రభాకర్ రెడ్డి,విజయనగరం జిల్లా రామసుందర్ రెడ్డి, ఈస్ట్ గోదావరి కు కీర్తి చేకూరి, గుంటూరు కు తమీమ్ అన్సారియా పల్నాడు కు కృతిక శుక్లా,బాపట్ల కు వినోద్ కుమార్, ప్రకాశం కు రాజా బాబు, నెల్లూరు కు హిమాన్షు శుక్లా,అన్నమయ్య కు నిషాంత్ కుమార్,కర్నూలు కు డాక్టర్ ఎ సిరి, అనంతపురం ఓ.ఆనంద్, సత్య సాయి జిల్లా కు శ్యాంప్రసాద్ లు నియామకం అయ్యారు.

## రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం

### -నాదెండ్ల మనోహర్, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి

**విజయవాడ,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా 29,796 రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డులదారులకు పారదర్శకంగా బియ్యం, తదితర సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో గురువారం పాత్రికేయుల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నూతన సాంకేతికతతో క్యూర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులను కొన్ని చోట్ల 85 శాతం, మరికొన్ని చోట్ల 95 శాతం షెడ్యూల్ లో పేర్కొన్న ఆయా జిల్లాల్లో రేషన్ షాపులు వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల్లో అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వృద్ధులకు ఇళ్లకు వెళ్లి ఇస్తున్నామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పంపిణీ చేస్తున్నామన్నారు. రెండు విడతలుగా ప్రజలకు ఈకెవైసి ఆధారంగా ఈ కార్డులు అందిస్తున్నామన్నారు. దేశంలోనే 96.5 శాతం ఈకెవైసి చేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఈనెల 15 నుంచి అన్ని జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు.


## CHANGE OF NAME

I Mood Sunil, S/o Mood Shankar Hno-12-19-38/1 Sevalal Nagar,Khaitlapur Kukatpally, Medchal Malkajgiri Dist. Have Changed My Name From Mudu Sunil To Mood Sunil.As per Aadhaar. For all purposes

## కర్నూలు ఉల్లిపాయ కూరల రుచి, సువాసన అదరహో...
## అంటూ రైతుల పక్షాన కలెక్టర్ నాగరాణి ప్రశంస

**-రైతుల నుంచే కొనుగోళ్లు పెంచాలని వ్యాపారులకు ఆదేశాలు**



**పశ్చిమ గోదావరి,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** తాడేపల్లిగూడెం ఉల్లిపాయ మార్కెట్‌లో ఈ రోజు కర్నూలు ఉల్లిపాయలతో చేసిన కూర రుచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా రైతులు, హమాలీలు, వ్యాపారులు, అధికారులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని విభిన్న ఉల్లిపాయ వంటకాలను ఆస్వాదించారు. "ఈ ఉల్లిపాయలు వినియోగించిన అన్ని వంటకాలు రుచికరంగా ఉన్నాయి" అని ప్రశంసిస్తూ, కర్నూలు ఉల్లిపాయలకు మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. తొలుత కలెక్టర్ నాగరాణి మార్కెట్ యార్డులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులు-కమిషన్ ఏజెంట్లు రైతుల వద్ద నుంచే నేరుగా కొనుగోళ్లు పెంచాలని, వారికి తగిన ధర అందేలా చర్యలు తీసుకోవాలని గట్టి ఆదేశాలు జారీ చేశారు. రైతు సంక్షేమంపై జిల్లా పరిపాలన నిఘా ఉంచుతుందని ఆమె స్పష్టం చేశారు. కలెక్టర్ నాగరాణి ఈ కార్యక్రమం ద్వారా ఒకవైపు రైతులకు ధైర్యం కలిగించగా, మరోవైపు కర్నూల్ ఉల్లిపాయలకు ప్రోత్సాహక వాతావరణం సృష్టించారు.

## వృద్ధుడికి ప్రాణం పోసిన చేయూత



**కాకినాడ,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** చేయూత సంస్థ ద్వారా ఎంతో మందికి కొత్త జీవితాలు ఇస్తూ ఆర్థికంగా ఆదుకోవడమే కాక విద్యాపరంగా కూడా చేయూతనిస్తూ మానవత్వం చాటుకుంటున్న సంస్థఆధ్వర్యంలో వృద్ధుడికి ప్రాణం పోసిన సంఘటన పట్ల రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డా గోపీనాథ్, కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికార బృందం తో పాటు నగర ప్రముఖులు ప్రశంసించిన సన్నివేశం పట్ల చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. విషయంలోకి వస్తే జీవితం చీకటిలో మగ్గుతూఊపిరి కోసం పోరాడుతున్న ఓ వృద్ధుడు ఆయనకు ప్రాణం పోసింది మానవత్వమే కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఫుట్‌పాత్‌పై ఎండకి ఎండి వానికి తడుస్తూ దోమలు తో ఇబ్బంది పడుతున్న గత 15 రోజులుగా కొన ఊపిరితో తల్లడిల్లుతూ పడివున్న వ్యక్తి పరిస్థితిని స్థానికులు గుర్తించి "చేయూత" రవి దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందించిన రవి తన టీమ్ నుఅక్కడికి పంపిఆ పెద్దాయనకి స్నానం చేయించి జుట్టు కత్తిరించి స్నానం చేయించడం అంబులెన్స్ సౌకర్యం కల్పించి రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ కోశాధికారి శ్రీ ఆదిత్య హాస్పిటల్ అధినేత ఉదయ్ చక్రవర్తి సహకారంతో అత్యవసర చికిత్స చేయించారు .ఆదిత్య హాస్పిటల్ ఆవృద్ధుడికితక్షణ వైద్యం అందించడం వల్ల ఆయనకు కొత్త జీవితం లభించింది. తరువాత కాకినాడ వృద్ధాశ్రమానికి తరలించగా డాక్టర్ ఫరా ఆయన పూర్తి బాధ్యతను స్వీకరించారు. ప్రాణం కాపాడటమే కాదు.. జీవితం వైపు దారి చూపిన మానవత్వానికి ఇది ఒక గొప్ప నిదర్శనంగా చేయూత సంస్థ కార్యదర్శి అలీమ్ ప్రస్తావించారు. సకాలంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ రవి కుమార్ స్పందించడమే కాక వైద్యుల బృందంతో చర్చించిన విధానంతో ఆ ఉద్యోగికి కొత్త జీవితం కల్పించారు. ఆ వృద్ధుడి వివరాలు సేకరిస్తున్నామని డాక్టరు ఫరా స్వీయ పర్యవేక్షణలో వైద్య సేవలు అందించడమే కాక సదుపాయాలు కూడా కల్పిస్తున్నారని అలీమ్ వివరించారు. సకాలంలో వృద్ధున్ని రక్షించామన్న ఆత్మ తృప్తి చేయూత టీం తో పాటు అందరికీ కలిగిందని ఆయన చెప్పారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**-మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**



**రౌతులపూడి,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** భారీ వాహనాలు రహదారి నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ హెచ్చరించారు.తనిఖీలలో భాగంగా రౌతులపూడి,తేటగుంట రోడ్డులో సరైన రికార్డు లేకుండా అధిక లోడు, అతి వేగంగా వెళ్తున్న భారీ వాహనాన్ని తనిఖీ చేసి రూ.65,000వేలు జరిమానా విధించి వాహనాన్ని సీజ్ చేశారు.ఈ సందర్భంగా వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రవాణా నిబంధనలకు అనుగుణంగా వాహనాల ను నడపాలని,అధిక బరువు,అధిక వేగం ప్రమాదానికి దారి తీస్తాయని,ప్రతి డ్రైవర్ వేగం కన్నా ప్రాణం మిన్న అని గ్రహించి వాహనాలు నడపాలని ఆయన అన్నారు.

## నూతన ఏ,డిని ను మర్యాద పూర్వకంగా కలిసిన జర్నలిస్ యూనియన్ నాయకులు



**పుట్టపర్తి,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఏడిగా పదవి బాధ్యతలు చేపట్టిన సి హెచ్ పురుషోత్తం లను( జాప్) జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి దుశ్యాలతో మెమేంటోల తో సత్కరించారు అలాగే బదిలీపై వెళ్తున్న వేణుగోపాల్ రెడ్డిని సత్కరించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ నాయకులు (జాప్ ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, పుట్టపర్తి సమాచారం ఎడిటర్ గోగుల చక్రపాణి , శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా అధ్యక్షులు సద్దల ఆది నారాయణ,జర్నలిస్ట్ ధర్మవరం డివిజన్ అధ్యక్షులు దాసరి సురేష్, ఉపాధ్యక్షుడు చిరంజీవి, సెక్రెటరీ మాలగుండ్ల శ్రీనివాసులు, రిటైర్డ్ ఆఫీస్ సిబ్బంది జి. రామన్న అమ్మినేని రాజేంద్రప్రసాద్ ,జి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## జై గణేష్ స్వామివారి హుండీ ఆదాయం రూ.2,55,931



**పిఠాపురం,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** పిఠాపురం పట్టణంలోని స్థానిక కోటగుమ్మం సెంటర్ లో గల జై గణేష్ స్వామివారి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వడ్డీ ఫణి కుమార్ సమక్షంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నున్న శ్రీరాములు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు.20-09-2024 నుండి 11-09-2025 సంవత్సరానికి గాను రూ.2,55,931 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నున్న శ్రీరాములు తెలిపారు.గత సంవత్సరం హుండీ ద్వారా రూ.2,49,070 వచ్చిందని, స్వల్ప మొత్తంలో ఈ సంవత్సరం ఆదాయం పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మైలవరపు రామకృష్ణ, ఆలయ సిబ్బంది, భక్త బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్స్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనండి

**-ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకుల మద్దతు కోరిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల**



**రాజమహేంద్రవరం,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** ఎలక్షన్ కోడ్ కారణంగా చివరి దశలో నిలిచిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పునః ప్రారంభించాలని,మే నెలకు సంబంధించిన 2024 మరియు 2025 వేతనాలు వెంటనే విడుదల చేయాలని,62 సంవత్సరాలకు పదవీవిరమణ వయసు పెంచాలని తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 13న విజయవాడ,మాకినేని బసవ పున్నయ్య భవన్ లో నిర్వహించిన తలపెట్టిన ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,కర్షక,విద్యార్థి,మరియు ప్రజా సంఘాల నాయకులు,అభ్యుదయ వాదులు,మేధావులతో నిర్వహించ తలపెట్టిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ మద్దతు తెలపాల్సిందిగా కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డా.వై.జాన్ బాబు,మాణిక్యంగొర్ల ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్టు లెక్చరర్స్ గా అతి తక్కువ వేతనాలతో,అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటూ,ప్రభుత్వకళాశాల అభివృద్ధికి,పేద,బలహీన వర్గాల చెందిన విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేసామని తెలిపారు.ప్రభుత్వ కళాశాలలు కార్పొరేట్ కళాశాలకు ధీటుగా నిలబడటంలో కాంట్రాక్టు లెక్చరర్స్ పాత్ర ఘనసీయమైనదని పేర్కొన్నారు.ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర నాయకులు బిజె గాంధీ,కె.రత్నకుమారి,శాం కిరణ్,ఖాదర్ వల్లీ,కాశీ రత్నం, శేషగిరి,ఉమాదేవి,లత,ఓబయ్య,వేణుగోపాల్ రాజు తదితరులున్నారు.

## టివిఎస్ ఎక్సల్ మోపెడ్ ను ఢీ కొట్టిన లారీ

**-ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి..**





**జి.కొండూరు,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** ఇద్దరు వ్యక్తులు టివిఎస్ ఎక్సల్ మోపెడ్ పై ఫెన్సింగ్ పనికి వెళుతున్న తరుణంలో వెనుక నుంచి వస్తున్న గ్రావెల్ లారీ మోపెడ్ ను దీకొట్టింది.ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి గాయాలైన ఘటన జి కొండూరు మండలంలోని కవులూరు గ్రామ శివారు పైడూరుపాడు వెళ్లే రోడ్డులో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని వెల్లటూరు గ్రామానికి చెందిన మాదు సుధాకర్ రావు తొర్లికొండ శివయ్య(60) ను తన టివిఎస్ ఎక్సల్ మోపెడ్ పై ఎక్కించుకొని వయా వెలగలేరు మీదగా కవులూరు- పైడూరుపాడు రోడ్ లో వెళుతున్నారు. అదే సమయంలో వెనకనుంచి వస్తున్న గ్రావెల్ లారీ (టిప్పర్) టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్ ను ఢీ కొట్టింది.దీంతో మోపెడ్ పైనుంచి కింద పడ్డ ఇద్దరికీ రక్త గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ తొర్లికొండ శివయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సుధాకర్ రావు కాలికి గాయం అయింది.స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడు శివయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు పిఠాపురం విద్యార్థులు



**పిఠాపురం,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో గురువారం జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్చరీ ఎంపికలలో పిఠాపురం నుండి శిక్షణ తీసుకుంటున్న ఎనిమిది మంది విద్యార్థులు ఎంపికయ్యారని,వీరు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరుపున పాల్గొంటారని, కోచ్ పి.లక్ష్మణరావు తెలిపారు.అండర్ 14 ఇండియన్ రౌండ్ బాలికల విభాగంలో కే.అలేఖ్య, ఎస్కే.లతీఫా,బాలుర విభాగంలో బి.జయదీప్, సిహెచ్.లోహిత్, అండర్ 17 ఇండియన్ రౌండ్ బాలికల విభాగంలో కే.సుహాసిని, ఎస్కె.హామీదా,బాలుర భాగంలో జేఆర్.అరుణ్, జేఆర్.ఆదిత్య ఉన్నారన్నారు.

## తెలుగు ప్రజల సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం : యార్లగడ్డ



**గన్నవరం,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల సంక్షేమమే టిడిపి ధ్యేయమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. తెలుగు ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ప్రతిసారి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి వారికి తగు సాయం చేశారని గుర్తుచేశారు. తండ్రి బాటలోనే తనయుడు లోకేష్ పయనిస్తూ నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా మన రాష్ట్రానికి రప్పించడంలో లోకేష్ చేసిన కృషి మరువలేనిది అన్నారు. నేపాల్ లోని వివిధ ప్రాంతాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా వారి స్వస్థలాలకు చేర్చేందుకు గత రెండు రోజులుగా లోకేష్ పడుతున్న తపన అభినందనీయమన్నారు. నేపాల్ లో తెలుగువారు చిక్కుకుపోయారన్న సమాచారం అందుకున్న వెంటనే అనంతపురం పర్యటనను సైతం రద్దు చేసుకొన్న లోకేష్ బుధవారం ఉదయాన్నే సచివాలయంలోని రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయ చర్యలను వేగవంతం చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నేపాల్ లో చిక్కుకున్న 215 మంది తెలుగు వారికి తాగునీరు, ఆహారం అందించేలా కృషి చేశారని చెప్పారు. మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో కాంబోడియాలో చిక్కుకున్న మీసాల ఆదిబాబును రక్షించి మన రాష్ట్రానికి రప్పించడంలోనూ లోకేష్ కృషి అభినందనీయమని యార్లగడ్డ ప్రశంసించారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలోనూ, గల్ఫ్ లో చిక్కుకున్న తెలుగువారిని స్వస్థలాలకు రప్పించడంలోనూ చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని అదే రీతిగా లోకేష్ తెలుగు ప్రజల పాలిట ఆపద్బాంధవుడుగా నిలిచారని యార్లగడ్డ ప్రశంసల వర్షం కురిపించారు. 215 మంది నేపాల్ లో చిక్కుకుపోతే ప్రతిపక్ష పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం శోచనీయమన్నారు.

## "పాడా" పీడీగా డిప్యూటీ కలెక్టర్ వేణుగోపాల్ రావు



**పిఠాపురం,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) పీడీ గా,డిప్యూటీ కలెక్టర్ పి.వేణుగోపాల్ రావు పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈయన ప్రస్తుతం, సర్వశిక్షా అభియాన్ ,కాకినాడ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో.ఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## వర్మను తాకిన రాకాసి అలలు



**పిఠాపురం,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** ఉప్పాడ తీరంలో రాకాసి అలలు తాకిడికి గ్రామంలోని ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు.వాటి తాకిడికి తీరం వెంబడి ఉన్న రోడ్డు గుంతల మయంగా మారింది.ప్రయాణికుల రాకపోకలకు రాకాసి అలలు అడ్డుకట్ట వేస్తున్నాయి.ఈ విషయం తెలుసుకున్న పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అక్కడ పరిస్థితులను పరిశీలిస్తుండగా, రాకాసి అలలు ఆయనను కూడా తాకాయి.

## బీసీలకు అండగా నిలుద్దాం

- **వైయస్సార్సీపీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేద్దాం**
- **ఎమ్మెల్సీ, వైయస్సార్ బీసీ సెల్ అధ్యక్షులు రమేష్ యాదవ్ తో నాయకులు బొడ్డు రమేష్ యాదవ్, కటారు శంకర్ యాదవ్**



**తాడేపల్లి,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షుడు,ఎం.ఎల్.సి. రాచగొర్ల వెంకటరావు యాదవ్ ని కలిసి వివిధ బిసి సంఘాల వ్యక్తుల ఐకమత్యాన్ని సాధించి,బిసి లకు ఎంతో అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డి ని తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన పరిస్థితులను పార్టీలోని బిసి వర్గాల వారికి సవివరంగా తెలియపరచాలని రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి బొడ్డు రమేష్ యాదవ్,రాష్ట్ర అఖిల భారత యాదవ మహా సభ ప్రధాన కార్యదర్శి, ఒంగోలు నగర పార్టీ అధ్యక్షుడు కటారు శంకర్ యాదవ్ లు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎం.ఎల్.సి. రమేష్ యాదవ్ మాట్లాడుతూ తప్పనిసరిగా మిత్రుల అభిప్రాయం పరిగణనలోకి తీసుకుని 175 నియోజకవర్గ బిసి సంఘాల మద్దతుతో పార్టీ నాయకులు వైయస్సార్సీపి ని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేసేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బిసి వర్గాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న యాదవ సామాజిక వర్గాల ఉన్నతి కోసం పార్టీలోని నాయకులు దన్నుగా నిలవాలని శంకర్ యాదవ్ తెలిపారు.

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో గిరిజన గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం



**కాకినాడ,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కృషితో ప్రత్తిపాడు నియోజకవర్గంలో గిరిజన గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. వివరాల్లోకెళ్తే.. శంఖవరం మండలంలో గిరిజన గ్రామాలైన వేళంగి,పెదమల్లాపురం తదితర గ్రామాలకు నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీస్ ను పునరుద్ధరించాలని కోరుతూ కొన్నేళ్లుగా గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పెద మల్లాపురం వెళ్లే రహదారి అత్యంత అధ్వానంగా మారడంతో బస్సు సర్వీసును నిలిపేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఇటీవల శంఖవరం నుండి పెద మల్లాపురం వరకు కొత్త రోడ్డు నిర్మించారు, దీంతో బస్సు సర్వీస్ పునరుద్ధరించాలని కోరుతూ ఈ ఏడాది జులై లో స్థానిక జనసేన నాయకుడు, డి ఆర్ యు సి సి సభ్యులు గొర్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గిరిజన గ్రామాల ప్రజలు కాకినాడ క్యాంపు కార్యాలయంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం అందించగా, వెంటనే స్పందించిన ఎంపీ ఉదయ్ అప్పటికప్పుడు జిల్లా ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి బస్సు సర్వీసు ను వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. దీంతో నేటి నుండి కాకినాడ నుండి కత్తిపూడి మీదుగా వేళంగి వరకు రోజుకు రెండు బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరితగతిన స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు గిరిజన గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా బొడ్డు రమేష్ యాదవ్



**విజయవాడ,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొడ్డు రమేష్ యాదవ్ ను మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డి అదేశాల మేరకు నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ ఆవిర్భావం నుంచి పామర్రు అసెంబ్లీ నియోజకవర్గం లోనే కాక బొడ్డు రమేష్ యాదవ్ ఉమ్మడి కృష్ణా జిల్లాలో క్రియాశీలకంగా పనిచేస్తూ కేంద్ర నాయకత్వాన్ని ఆకర్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా యాదవ, బీసీ సంఘాల్లో వీరు క్రియాశీలక నాయకులు గా ఉన్నారు. తనను వైఎస్ఆర్సిపి పార్టీ పెద్దలు గుర్తించి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించిన సందర్భంగా రమేష్ యాదవ్ పామర్రు మాజీ శాసనసభ్యులు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ కైలే అనిల్ కుమార్ గారి ఆశీస్సులతో వైస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా నియమించినదని పేర్కొంటూ పార్టీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డి కి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమ పథకాల రథసారథిగా దేశ వ్యాప్తంగా ఆకర్షించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కల్లబొల్లి హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం నిజ స్వరూపం వారి సంవత్సరం పరిపాలనలోనే ప్రజలు గమనించారని ఆయన అన్నారు. వైసీపీ కార్యకర్తలను, నాయకులను ఇబ్బంది పెట్టటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం,వారి నాయకులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం మోసాన్ని, ప్రజా వ్యతిరేక చర్యలను విజయవంతంగా వై.ఎస్.ఆర్.సి. పి .క్యాడర్ ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు.

## తల్లి గంగమ్మ ఒడికి పూజలు అందుకొని బయలుదేరిన గణనాథుడు



**తిరువూరు,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** తిరువూరు గణేష్ నవరాత్రులు శాంతినగర్లో రంగురంగుల హంగులతో విద్యుత్ దీపాల అలంకరణతో శాంతినగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణేష్ విగ్రహం మండపంలో 14 రోజులు ప్రతిరోజు భక్తులచే ప్రత్యేక పూజలు అందుకొని తల్లి గంగమ్మ ఒడికి భక్తుల కోలాహలం మధ్య సాంప్రదాయమైన నృత్యాలతో పట్టణ పురవీధుల్లో భారీ ఊరేగింపుతో తరలి వెళుతూ భక్తులను పరవశింప చేస్తూ తల్లి గంగమ్మ వడిలోకి నిమజ్జనానికి ప్రయాణం

ఎంపి ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన

# జవహర్ నగర్ శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ నాయకులు

**సెప్టెంబర్ 17న జరగబోయే యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానం**





**జవహర్ నగర్, సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో బోడుప్పల్ క్యూ న్యూస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను, శామిరపేట లోని ఎంపి ఈటెల రాజేందర్ కలసి, మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్ వద్ద సెప్టెంబర్ 17న జరగబోయే యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి యజ్ఞ కమిటీ ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు చారి, జేఏసీ అధ్యక్షులు మారోజు సోమాచారి, జేఏసీ ప్రధాన కార్యదర్శి కేకే చారి, జేఏసీ ఉపాధ్యక్షులు కర్ణ కంటి పుల్లయ్య చారి, కార్యదర్శి మారోజు నరసింహ చారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు శ్రీరామదాసు వెంకటరమణాచారి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగుల రమేష్ చారి, కోశాధికారి ఆకునూరి నగేష్ చారి, ఉపాధ్యక్షులు మారోజు రమేష్ బాబు, కేశవుల రాం బ్రహ్మాచారి, బి తోజు రామాచారి, ఉపాధ్యక్షులు లక్కుంట్ల రుద్రాచారి, యజ్ఞ కమిటీ కార్యదర్శి రాళ్ల బండి భైరవ చారి, అందోజు నరసింహ చారి, సంయుక్త కార్యదర్శి, వగులోజు నవీన్ చారి, శ్రీరామోజు వెంకటాచారి, ప్రచార కార్యదర్శి కాయతోజు సత్యం చారి, పున్నం చారి తదితరులు పాల్గొన్నారు.

# దసరా,దీపావళి "బై వన్ గెట్ వన్" ఆఫర్స్ ప్రకటించిన ది చెన్నై సిల్క్స్

**తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కాంబో ఆఫర్స్ ప్రకటించిన ది చెన్నై సిల్క్స్**



**కూకట్ పల్లి, సెప్టెంబర్11(వార్తాప్రభ):** ది చెన్నై సిల్క్స్ ,శ్రీ కుమారన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన ఆఫర్స్ ను అందజేస్తున్నట్లు స్టోర్ మేనేజర్ నాగేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షో రూమ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 15వ తేదీన స్టోర్ కు సంబంధించి తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తమ దగ్గర ఉన్న కలెక్షన్స్ లో సారీస్,లేడీస్ వేర్,చిల్డ్రన్స్,మెన్స్ వేరితోపాటు వివిధ వాటిలో బై వన్ గెట్ వన్, కాంబో ఆఫర్స్, డిస్కౌంట్ లను వినియోగదారులకు అందజేస్తున్నట్లు వారు వెల్లడించారు. రాబోయే దసరా దీపావళిని సైతం పురస్కరించుకొని ఫెస్టివల్ కలెక్షన్లు కూడా అందుబాటులోకి తెచ్చామని వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆఫర్లు కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షోరూం తో పాటు మెహదీపట్నంలో ఉన్నటువంటి స్టోర్ లో కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. వినియోగదారులందరూ స్టోర్ను సందర్శించి అద్భుతమైన కలెక్షన్లను కొనుగోలు చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ పబ్లిక్ రిలేషన్ యోగానంద శర్మ,ఏజీఎం రవికాంత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సెప్టెంబర్11(వార్తాప్రభ)**2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం చెన్నూరు మండల కేంద్రంలోని గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పాఠశాలల అభివృద్ధి పనులు, అమృత్ 2.0 పథకం పనులు, ఇతర అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టి సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు.

# క్యాబ్, స్కూల్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11, (వార్తాప్రభ) :** ట్రాన్స్పోర్ట్ రంగానికి సంబంధించిన స్కూల్, క్యాబ్ డ్రైవర్లు జనరల్ బాడీ సమావేశం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని పొట్లూరి నాగేశ్వర్ రావు భవన్ (ఏ ఐ టి సి) కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రవీణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏ ఐ టి యూ సి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ యూసుఫ్,సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 1920లో ఏ ఐ టి యూ సి నీ స్థాపించడం జరిగినది.నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన కార్మిక హక్కుల సాధనకై నిరంతరం పోరాడే ఏకైక సంఘం ఏ ఐ టి యూ సి అని తెలిపారు అందులో భాగంగా నేడు నగరంలోని క్యాబ్, డ్రైవర్లు స్కూల్ కాలేజీల పిల్లల రవాణా కి బండ్లు పెట్టి నడుపుతున్న డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి హక్కుల సాధనకై వారికి సౌకర్యాల కల్పనకై నిరంతరం అండగా ఏ ఐ టి యూ సి ఉంటుందని తెలిపారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లందరికీ మిగిలిన అసంఘటిత కార్మికులతో కలిపి సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని,అట్టి బోర్డు ద్వారా సంక్షేమ పథకాలైన ఇన్సూరెన్స్,వైద్య సదుపాయాలు, డ్రైవర్ల పిల్లల చదువులకు ఫీజులు,ఇండ్లు లేని వారికి ఇండ్ల సౌకర్యం,60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అమలు చేసే విధంగా సంక్షేమ బోర్డు ఉండాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు కనీస వేతనం 36000 రూపాయలుగా జి.ఓ విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా ప్రవీణ్,అధ్యక్షునిగా శ్రీరామ్ శ్రీనివాస్ చారి,ఉపాధ్యక్షునిగా మేకల శ్రీనివాస్,కార్యదర్శిగా మురళి,సహాయ కార్యదర్శి గా పెంటా రెడ్డి,కోశాధికారిగా గోవర్ధన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, లతో పాటు కమిటీ సభ్యులుగా 7గురితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యూ సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి,శ్రీనివాస్,మండల అధ్యక్షులు హరినాథ్ రావు,నాయకులు దుర్గయ్య,డప్పు రామస్వామి,బాబు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి 1650 కోట్లు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి.

**నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీష్ గౌడ్**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11 (వార్తాప్రభ):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని చంద్రనాయక్ తండా,కాకతీయ హిల్స్, అయ్యప్ప సొసైటీ కాలనీలలో రూ.9 కోట్ల 60 లక్షల 10 వేల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణము పనులకు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం చంద్రనాయక్ తండా,కాకతీయ హిల్స్, అయ్యప్ప సొసైటీ కాలనీలలో రూ. 9 కోట్ల 60 లక్షల 10 వేల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని,సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని,మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పిఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కై గతంలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని పిఏసీ చైర్మన్ గాంధీ,కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ,ప్రజలకు ట్రాఫిక్ రహిత,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పిఏసీ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని పిఏసీ చైర్మన్ గాంధీ అని. పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు,వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,కాలనీ వాసులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయుల సేవలు ఆదర్శప్రాయం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ లోగల ఎస్ఎన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో బడ్జెట్ స్కూల్స్ మ్యానేజ్మెంట్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయులు ఆదర్శప్రాయులని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్షేత్రస్థాయిలో ఆరోగ్యం-విద్య సమన్వయ కార్యక్రమాలు చేపడితే విద్యార్థులు ఆరోగ్యంగా, విజ్ఞానవంతులుగా ఎదగడానికి తోడ్పడతయాని అన్నారు. ప్రతివిద్యార్థి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులను చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్,అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మెన్ చల్ల నరసింహ రెడ్డి,రంగారెడ్డి జిల్లా బీసీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్,ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి,శేరిలింగంపల్లి మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటయ్య,బీ స్మాట్ స్టేట్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, జనరల్ సెక్రెటరీ భరత్ కుమార్, ట్రెజరర్ మీనందర్ రావు,స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ భీష్మారెడ్డి,స్టేట్ మెంబర్ అస్లాం, సీనియర్ కరస్పాండెంట్స్ వాసుదేవ్ రావు,కిరణ్ కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సెంట్ జెవియర్ రాజు,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్ శంకర్,బీ- స్మాట్ ఆర్గనైజర్స్ ప్రెసిడెంట్ నిజాం అలీ ఖాన్,జనరల్ సెక్రెటరీ వెంకట్,ట్రెజరర్ హిమబిందు, అడ్వైసర్ ఆచార్య,వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రావు,జాయింట్ సెక్రెటరీ జేసుదాస్,ఆర్గనైసింగ్ సెక్రెటరీ అఖిల్,తదితర స్కూల్ కరస్పాండెంట్స్,టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ లో ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు...





**కాప్రా, కమలానగర్, సెప్టెంబర్ 11:(వార్తా ప్రభ)** ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి గురువుజాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మన దేశ రెండో రాష్ట్రపతి, మేధావి, విద్యావేత్త అయినడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ ఐదున జరుపుకుంటున్నాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిజాంపేట్ లోని అలంకృత అపార్ట్మెంట్ ఆవరణలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి నిర్వహణ కార్యదర్శి ఎం. నాగభూషణం పెద్దలను వేదికపైకి ఆహ్వానించారు. వేదమూర్తి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ముత్తయ్య మరియు ఇతర అతిధులు శ్రీనివాసరావు, మరియు బి. వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమానికి 25 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ముందుగా ప్రార్థన గీతం ఆలపించి సభను ప్రారంభించారు. రెండుసార్లు రాష్ట్ర ప్రతి అవార్డు గ్రహీత కట్ట చంద్రయ్య ప్రధానోపాధ్యాయుల కి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులను ఆయన పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించి ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సభకు విచ్చేసిన ప్రతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తమ సందేశాన్ని ఇచ్చినందుకు సభలో ప్రశంసల జల్లులు కురిపించారు. అందరూ అన్ని రంగాల్లో వారి వారి సందేశాన్ని వివరించారు. చివరగా రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు గ్రహీత అయినటువంటి ఎస్ ఎస్ వి ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం, గురువులకు ఇచ్చారని ఆయన తెలిపారు. క్రీడల గురించి పది నిమిషాలు విపులంగా వివరించి చెప్పినందుకు అందరూ కెరాతాళ ధ్వనులతో అభినందించారు. ఈ కార్యక్రమానికి అలంకృత అపార్ట్మెంట్ నివాసి శ్రీనివాసరావు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సాలువతో ఘనంగా సత్కరించారు. అందుకుగాను అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తేనేటి విందు విందు ఏర్పాటు చేశారు. నిర్వహణ కార్యదర్శి వందన సమర్పణ చేసిన తర్వాత జాతీయ గీతం ఆలపించి కార్యక్రమాన్ని ముగించారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

# ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ చొరవతో స్పందించిన వాటర్ వర్క్స్ అధికారులు

**తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ కు, అధికారులకు స్థానికుల ధన్యవాదాలు.**



సనత్ నగర్, సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) సనత్ నగర్ లోని తులసి నగర్ బస్తిలో గత 15 రోజుల నుంచి పవర్ బోర్ పని చేయడం లేదు. ఈ విషయాన్ని మాజీ మంత్రి,స్థానిక శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే శాసనసభ్యులు శ్రీనివాస్ యాదవ్ వెంటనే వాటర్ వర్క్స్ సీజీఎం కి చెప్పడం జరిగింది. వాళ్లు ఈరోజు బోర్ రిపేరింగ్ సక్సెస్ గా పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఏం.ఎల్. ఏ.శ్రీనివాస్ యాదవ్ కి, లక్ష్మీ బాలరెడ్డి, సిజిఎం ప్రభుకి,శ్రీనివాస్ రావు కి ఫతేనగర్ సెక్షన్ హిందూజా కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నాయకులు ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్, రామ్మోహన్ చారి, శంకర్ గౌడ్ మరియు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా నీటి సరఫరా" సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పద్మా నగర్ ఫేజ్ - 2 సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలోని పలు వీధుల్లో "మంజీరా నీటి సరఫరా" సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంజీరా పైప్ లైన్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కాలనీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, రమణా రెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ - నార్త్ఈస్ట్ కనెక్ట్, టెక్నో, కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమాలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్రంతో ఈశాన్య రాష్ట్రాల మధ్య శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక పరమైన బంధాన్ని మరింతగా పటిష్ఠ పర్చేందుకుగాను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆలోచనల మేరకు తెలంగాణ %-% నార్త్ ఈస్ట్ కనెక్ట్, టెక్నో, కల్చరల్ ఫెస్టివల్ అనే పేరుతో రెండు విడతలుగా మూడు రోజులు చొప్పున హైద రాబాద్ లో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ తెలంగాణ %-% నార్త్ఈస్ట్ కనెక్ట్, టెక్నో, కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమాల నిర్వహణపై గవర్నర్ కార్యాలయ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ నేడు సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య, కె. లక్ష్మీ, డైరెక్టర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ మరియు ఛీఫ్ ఫెస్టివల్ కోఆర్డినేటర్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక, పంచాయితీ రాజ్ శాఖ డైరెక్టర్ శ్రీజన, స్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి సోని బాల దేవి, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కార్యాలయ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, తెలంగాణా , ఈశాన్య రాష్ట్రాల మధ్య శాస్త్ర, సాంకేతిక, వైద్య, మహిళా సాధికారిత, సాంస్కృతిక, క్రీడలు తదితర కార్యక్రమాలలో భాగంగా రెండు విడతలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నవంబర్ 20, 21, 22 తేదీలలో మొదటి విడత, నవంబర్ 25, 26, 27 తేదీలలో రెండవ విడత కార్యక్రమాలను నిర్వహింస్తున్నట్టు వివరించారు. దీనిలో భాగంగా, తెలంగాణా, ఈశాన్య రాష్ట్రాల లకు సంబంధించిన సాంస్కృతిక, సాహిత్య, మ్యూజికల్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, ఇరు వైపులకు సంబంధించిన ప్రముఖ సినిమాల ప్రదర్శన, మాహిళా సాధికారత, అభివృద్ధి తదితర అంశాలపై చర్చా వేదికలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు అన్నారు. హైదరాబాద్ లో మొట్టమొదటి సారిగా నిర్వహించే ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# ఎడిటోరియల్

## వ్యవస్థలపై నమ్మకమే.. సైబర్ నేరాలకు మార్గమా?

కర్ణాటక మాజీ ఎమ్మెల్యే గుండప్ప వకిల్ "డిజిటల్ అరెస్ట్" పేరిట మోసపోయి ఎనిమిది రోజుల్లో రూ.31 లక్షలు కోల్పోవడం సమాజానికి హెచ్చరికను జారీ చేస్తున్నది. సాధారణ పౌరులు మోసపోవడం ఒకెత్తయితే.. ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి వలల్లో చిక్కుకోవడం నిజంగా ఆందోళన కలిగించే విషయం.సీబీఐ, ఈడీ, పోలీస్ వంటి సంస్థల పేర్లను మోసగాళ్లు తమ పెట్టుబడిగా మార్చుకుంటూ దుర్వినియోగం చేస్తున్నారు. ప్రజల్లో భయం కలిగించడానికి మీపై కేసు నమోదైంది... డిజిటల్ అరెస్ట్ చేస్తున్నాం అంటూ మరింత మోసాలకు పాల్పడుతున్నారు. ఈ భయంతోనే నిరక్షరాస్యులతో పాటు చదువుకున్నవారు, వివిధ హోదాల్లో ఉన్న వారు కూడా మోసాలకు బలవుతున్నారు. ఇది కేవలం వ్యక్తుల అమాయకత్వం కాదు, మన వ్యవస్థలపై ఉన్న నమ్మకాన్ని మోసగాళ్లు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారనడానికి సంకేతం.ప్రతి రోజు "సైబర్ సెక్యూరిటీ" పై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నా, ఈ తరహా మోసాలు మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం, టెలికం కంపెనీలు, బ్యాంకులు %-% ఇవన్నీ కలిసే ఒక బలమైన మౌలిక వేదికను రూపొందించాల్సిన అవసరం ఉంది. ఫేక్ నంబర్లు, ఫేక్ వీడియో కాల్స్, వాయిస్ మాస్కింగ్ టెక్నాలజీలను తక్షణం గుర్తించే వ్యవస్థలు లేకపోవడం పెద్ద లోపంగా పరిణమించింది.ఒకవైపు మోసగాళ్లు అధునాతన పద్ధతులు ఉపయోగిస్తుంటే, మరోవైపు పౌరులు కూడా తమ నిర్లక్ష్యం వీడడం లేదు. "న్యాయమూర్తి వీడియో కాల్‌లో డబ్బు అడుగుతాడా?" అనే సాధారణ ప్రశ్న కూడా ఆలోచనలోకి రాలేదు. కాబట్టి బాధ్యత రెండు వైపులా ఉంది ప్రభుత్వం రక్షణ కల్పించాలి, పౌరులు జాగ్రత్తలు పాటించాలి.సైబర్ మోసాలపై విద్యా స్థాయిలోనే అవగాహన కల్పించాలి.పోలీస్, సీబీఐ, ఇడీ వంటి సంస్థలు ఎప్పుడూ డబ్బు అడగవని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి.ఫేక్ కాల్స్‌ని గుర్తించగలిగే తక్షణ ట్రాకింగ్ సిస్టమ్ ను మరింత అభివృద్ధి చేయాలి.మోసగాళ్లను పట్టుకునే ప్రత్యేక వ్యవస్థలకు మరింత అధికారాలు ఇవ్వాలి.గుండప్ప వకిల్ ఘటన ఒక వ్యక్తిగత నష్టం మాత్రమే కాదుబీ ఇది సమాజానికి మేల్కొలుపు పాఠం. డిజిటల్ యుగంలో సౌలభ్యం ఎంత పెరుగుతున్నదో.. ప్రమాదాలు కూడా అంతే స్థాయిలో పెరుగుతున్నాయి. "ఒక ఫోన్ కాల్, ఒక వీడియో కాల్" ఆధారంగా ఎవరినీ నమ్మకూడదన్న అవగాహన ఇప్పుడు అత్యవసరం. లేకపోతే "డిజిటల్ అరెస్ట్" లాంటి మోసపూరిత వలలు ఎవరినీ విడిచిపెట్టవు.

## ప్రతిభకు పదును పెట్టాలి

**ఏపీ ప్రభుత్వం నిర్వహించిన అమరావతి క్వాంటంవాలీ హ్యాక్‌థాన్**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2025 పోటీల్లో పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి బహుమతులను సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణకుమార్ తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో అమరావతి క్వాంటంవాలీ హ్యాక్‌థాన్ %-% 2025 పేరుతో సాంకేతిక పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. తమ విద్యార్థులు రెండు బృందాలుగా సెమీఫైనల్స్‌లో విజయం సాధించారని తెలిపారు. ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించి పదివేలు, ఐదు వేలు చొప్పున నగదు బహుమతులను సైతం కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఫైనల్స్‌కు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో కార్యదర్శి చిట్టా అమరుసుధీర్, కోశాధికారి కాజా రాఘవయ్యలు విద్యార్థులను అభినందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతంజలిశాస్త్రి, కంప్యూటర్స్ విభాగాధిపతి డాక్టర్ డీ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆవేశం అనర్థం



అనర్థం ఆవేశము
హరించును ఆనందము
ఉంచాలి బహు దూరము
లేదంటే ప్రమాదము
కడలమ్మ ఉగ్రరూపము
అంతులేని ఆవేశము
తీసుకోకు ఏమాత్రము
ఆ సమయాన నిర్ణయము
కల్లోల సాగరమే
గుండెలోని ఆవేశము
దాని మీద విజయమే
సుఖమయం జీవితము
క్షణికావేశంలోన
పొరపాట్లు జరుగునోయి
మదిలోన ఉండాలోయి
ప్రశాంత వాతావరణము

-గద్వాలసోమన్న,
ఎమ్మిగనూరు, 9966414580

## పుదుచ్చేరి ముఖ్యమంత్రి చేతులు మీదుగా మెమెంటో అందుకొన్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి)**1965లో స్థాపించబడిన జాతీయ డెయిరీ అభివృద్ధి బోర్డు (ఎన్ డి డి బి) ఆరు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, వజ్రోత్సవ వేడుకలు సెప్టెంబర్ 11న పుదుచ్చేరిలో ఘనంగా నిర్వహించారు. ఐతే ఇప్పటికే 60వ,సంతాల వేడుకలు ఘనంగా జరుపుకుని సుమారు ఆరు నెలలు దాటిన కృష్ణా మిల్క్ యూనియన్ (విజయ డెయిరీ)వాజ్రోత్సవాలు జరుపుకున్న ఘనతను గౌరవించిన పుదుచ్చేరి ప్రభుత్వం విజయ డెయిరీ రథసారథి ని ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎన్ డి డి బి తో గత 60 సంవత్సరాలుగా దీర్ఘకాలిక, ఫలప్రదమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ, సహకార సమితిని సమర్థవంతంగా నడిపిస్తూ, పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ ను గుర్తించి, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుని సత్కరించిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి మెమెంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాష్నాథన్ , జాతీయ డెయిరీ అభివృద్ధి బోర్డు (ఎన్ డి డి బి) ప్రస్తుత చైర్మన్ డాక్టర్ మీనేష్ షా, పుదుచ్చేరి వ్యవసాయ మంత్రిశ్రీ. సి. డిజె. కౌమర్ తదితరులు పాల్గొన్నారు. కాగా మన రాష్ట్రం నుండి ఈ కార్యక్రమం లో చైర్మన్ చలసాని ఆంజనేయులు తో పాటుగా కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు పాల్గొన్నారు.

## నగరంలోని ఆర్ ఓ ప్లాంట్ల దుకాణాలు లో నీటి శుద్ధత లాబ్ రిపోర్టులు పరిశీలించండి

**ట్రేడ్ లైసెన్స్ లేకపోయినా... వాటర్ టెస్టింగ్ తాజా ల్యాబ్ రిపోర్ట్ లేకపోయినా వెంటనే మూసేయండి**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో తాగునీటి అమ్మకాల్లో శుద్ధ నీటి శాతం ఎంతుందో ప్రాథమిక ఆరోగ్య నిపుణులు సలహాలు సూచనలు పాటిస్తున్నారా ....వ్యాపారమే ...సంపాదనే ముక్యంగా భావిస్తున్న ఆర్ ఓ ప్లాంట్స్ దుకాణాలు సరఫరా చేస్తున్న తాగునీరు ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తుందా తదితర అంశాలపై విజయవాడ నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టి సారిస్తున్నారు. దానిలో భాగంగా నగరంలోని ఆర్ ఓ ప్లాంట్లన్నిటిలో నీటి శుద్ధత లాబ్ రిపోర్టులు పరిశీలించమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. గురువారం ఉదయం శాఖాధిపతులతో, ప్రజారోగ్యం విభాగం సిబ్బంది తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో ప్రజారోగ్య విభాగంలో అధికారులందరూ తమ తమ పరిధిలో గల ఆర్. ఒ ప్లాంట్ల ద్వారా త్రాగునీటి సరఫరా వ్యాపారం చేస్తున్న వారిని పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేకపోయినా, నీటి పరీక్షల ల్యాబ్ రిపోర్ట్ లేకపోయినా వెంటనే ఆర్. ఒ ప్లాంట్లను మూసేయాలని అన్నారు. ల్యాబ్ రిపోర్ట్ లో ఎటువంటి ప్రమాదం లేదు అని నిర్ధారించుకున్న తర్వాతే వారు త్రాగునీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రానికల్లా నగర పరిధిలో అటువంటివి ఎన్ని దుకాణాలు ఉన్నాయి, వాటి నివేదిక తమకు సమర్పించాలని ఆదేశించారు.

## సాంస్కృతిక ఉత్సవాలు మనసుకు సాంత్వన కలిగిస్తాయి..

**● సాహితీ సంబరాలు సమాజాన్ని చైతన్యవంతం చేస్తాయి ● కేబీఎన్ కళాశాల సెక్రటరీ తోనుగుంట్ల శ్రీనివాసు**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కుటుంబంలో ఉన్న నలుగురు సభ్యులు ఒకేసారి కలుసుకునే సందర్భాలే కరువైన ఈ రోజుల్లో వందలాదిమంది సాహితీవేత్తల్ని, కళాకారులని కార్టూనిస్టుల్ని ఒకచోట కలిపి ఒక గొప్ప సాంస్కృతిక ఉత్సవాన్ని జరపడం గొప్ప విషయమని కేబీఎన్ కళాశాల సెక్రటరీ తూనుగుంట్ల శ్రీనివాసు అన్నారు. కృష్ణాజిల్లా యంత్రాంగం-ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ సౌజన్యంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు-2025 పోస్టర్ ను గురువారం కళాశాల సమావేశ హాల్లో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇలాంటి కళా సంస్కృతిక సంబరాలు సాహితీవేత్తల్లో కళాకారుల్లో ఉత్సాహాన్ని నింపుతాయన్నారు... అందులోనూ ఎన్టీఆర్ జిల్లా గౌరవ కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించడం అందరూ హర్షించాల్సిన విషయ మన్నారు. తగిన ప్రోత్సాహం ఇవ్వడం లేదని బాధపడుతున్న కళాకారులు సాహితీవేత్తలు ఇలాంటి కార్యక్రమాల్ని అవకాశాల్ని తప్పక వినియోగించుకోవాలన్నారు. ఈ ఉత్సవాల కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ యేమినేని వెంకటరమణ మాట్లాడుతూ... నవంబర్ 22 23 శని ఆదివారాలలో రెండు రోజులపాటు విజయవాడలో నిర్వహిస్తున్న ఈ సంబరాలలో కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులు విరివిగా పాల్గొనాలని... ఆ సందర్భంగా మేము నిర్వహిస్తున్న కవితలు కథలు, కార్టూన్ల పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు... ఆసక్తి ఉన్న కవులు రచయితలు కళాకారులు 9246415150 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు... కార్యక్రమంలో కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జి కృష్ణవేణి, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు కలిమిశ్రీ, ఉపాధ్యక్షులు చొప్పా రాఘవేంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## ఎం ఎల్ ఎ సుజనా చౌదరి ఆదేశాలతో మహిళల ఆరోగ్యం పై అవగాహన సదస్సు





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు తమ ఆరోగ్యంపై తప్పక శ్రద్ధ వహించాలని సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని అమ్మ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ శ్రీ లక్ష్మి అన్నారు..ఎం ఎల్ ఎ సుజనా చౌదరి ఆదేశాలతో పశ్చిమ లోని డ్వాక్రా, ఆర్పీలు, సమైక్య మరియు మహిళా సంఘాల సభ్యులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. కేదారేశ్వరపేట, ఫ్రూట్ మార్కెట్ ప్రాంతంలోని వీ ఎం సీ కళ్యాణ మండపంలో గురువారం ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది మహిళల ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, అమ్మ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీ లక్ష్మి, ఎ పి స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ట్రైనర్ సైదులు నాయక్, టాటా ఎలక్ట్రానిక్స్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ హెచ్ ఆర్ మేనేజర్ ఇమ్రాన్, బీజేపీ స్టేట్ సెక్రటరీ బొడ్డు నాగలక్ష్మి, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రియాజ్ సుల్తానా, కమ్యూనిటీ ఆర్గనైజర్ విజయ భవాని, సుజనా మిత్రా కోఆర్డినేటర్ బొర్రా లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొని ఆరోగ్యం, నైపుణ్య శిక్షణ, పొదుపు సంఘాలలోని సమస్యల గురించి అవగాహన కల్పించారుఈ సందర్భంగా గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం మరియు మానసిక ఆరోగ్యంపై కూడా దృష్టి సారించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు.నేటి ఆధునిక జీవనశైలి కారణంగా వివిధ రుగ్మతలతో మహిళలు బాధపడుతున్నారని సమయానికి సరైన పోషకాహారం తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. మహిళలు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తగిన వైద్య చికిత్స పొందాలని సూచించారు. గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలను కూడా చేయించుకోవాలని తద్వారా ముందస్తు రోగ నిర్ధారణ సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు ఎవరికి ఒక రూపాయి కూడా లంచం ఇవ్వనవసరం లేకుండా పని చేయించుకోవాలని పొదుపు మహిళలకు సూచించారు.ఎవరైనా బలవంతపు వసూళ్లకు పాల్పడితే ఎన్డీఏ కార్యాలయంలో తెలియపరచాలని కోరారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ట్రైనర్ సైదులు నాయక్ మాట్లాడుతూ కబేళా ప్రాంతంలో ఉన్న నైపుణ్య శిక్షణ కేంద్రాల్లో మహిళలకు , కుట్టు శిక్షణ, బ్యూటీ, డిజిటల్ మార్కెటింగ్, స్మార్ట్ మీటర్ల లపై శిక్షణను ఇస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి గురువారం ఉదయం గుణదల లో ఉన్న సెయింట్.జాన్స్ హై స్కూల్ మరియు బెంజ్ సర్కిల్, పడమట రోడ్ లో ఉన్న ఎస్.కె. ఫెయిర్స్ అండ్ ఫెస్టివల్స్ ఎగ్జిబిషన్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని



ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు ఎల్.ఓ.సి అందజేత

**ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటిశ్రీధర్ తో కలిసి అందజేసిన కూటమి నేతలు**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని56 వ డివిజన్ , రాజరాజేశ్వరి పేట కు చెందిన షేక్ షబీనాకు మంజూరైన రూ 1లక్ష 80 వేల ఎల్ .ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను బాధితురాలికి ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. రాజా రాజేశ్వరి పేటకు చెందిన షేక్ షబీనా గర్భాశయ సమస్యతో బాధపడుతు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. తనకు మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో టీడీపీ డివిజన్ అధ్యక్షుడు శ్యాంసుందర్ ఎల్ ఓ సీ కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.మంజూరైన రూ 1 లక్ష 80 వేల ఎల్. ఓ. సీ ను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ ,బీజేపీ నాయకులు కరిముల్లా తో కలిసి అందజేశారు .అదేవిధంగా 56 వ డివిజన్, పాత రాజరాజేశ్వరి పేటకు చెందిన పులుపు రెడ్డి దుర్గ భవాని ( 22) కు రూ 1 లక్ష 50 వేల ఎల్ ఓ సీ ను అందజేశారు.. ఈ ఎన్ టీ సమస్యతో బాధపడుతున్న దుర్గ భవాని మెరుగైన వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా ఎల్ ఓ సీ ను అందజేశారు. త్వరితగతి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో కూటమి నేతలు నున్న కృష్ణ, గన్నవరం శ్రీనివాసరావు, దుర్వేసుల హుస్సేన్, కరిముల్లా, సాయి శరత్, సుజనామిత్ర కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు ఆహ్వానం

**ఆహ్వాన పత్రిక అందించిన దుర్గగుడి ఈవో, ప్రధాన అర్చకులు**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రి పై కొలువుదీరిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల సన్నిధిలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 తేదీవరకు జరగబోయే దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు విచ్చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను ఇంద్రకీలాద్రి ఆలయ ఈవో శీనా నాయక్ ఆహ్వానించారు. గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ కు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామిఆలయ ఈవో శీనా నాయక్ , ప్రధాన అర్చకులు ఎల్.దుర్గా ప్రసాద్, వేద పండితులు శ్రీధర్ ఆహ్వానపత్రిక అందించారు. వేద పండితులు ఎంపి కేశినేని శివనాథ్ కి వేద ఆశీర్వచనం చేయటంతో పాటు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు, శేష వస్త్రం అందజేశారు. ఆ తర్వాత ఇంద్రకీలాద్రి పై జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవ ఏర్పాట్ల గురించి ఎంపి కేశినేని శివనాథ్ అడిగి తెలుసుకున్నారు.

## దర్వాజా మస్తాన్ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు



**కనిగిరి సెప్టెంబర్ 11 వార్త ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని షేక్ దర్వాజా మస్తాన్ శ్రీమతి హాబీబున్ దంపతుల ఏకైక కుమారుడు బర్ ఖుర్ దార్ అంజాద్ వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో ప్రకాశం జిల్లా జనసేన కార్యదర్శి, సింగిల్ విండో డైరెక్టర్ యలమందల రహీముల్లా, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు ఊస మధుసూదన్ రావు, షేక్ షబ్బీర్, గోపిశెట్టి మాధవ తదితరులు పాల్గొని అంజాద్ కు వివాహ శుభాకాంక్షలు తెలిపారు

## కొత్త రాజరాజేశ్వరి పేటలో పైప్ లైన్లు ద్వారా సరఫరా అవుతున్న నీళ్లను కేవలం వాడుటకు మాత్రమే ఉపయోగించండి

**కాచి చల్లార్చిన నీరునే తాగండి**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్త రాజరాజేశ్వరి పేటలో పైప్ లైన్లు ద్వారా సరఫరా అవుతున్న నీళ్లను కేవలం వాడుటకు మాత్రమే ఉపయోగించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు.ప్రజల ఆరోగ్య దృశ్య విజయవాడ నగరపాలక సంస్థ వారు సరఫరా చేసే నీరును కేవలం వాడుటకు మాత్రమే వినియోగించవలెనని, త్రాగునీరు కొరకు టాంకర్లు, బబుల్స్ ద్వారా నీరు సరఫరా చేస్తారని, త్రాగునీరును కాచి చల్లార్చిన తర్వాతే తాగవలెనని కమిషనర్ అన్నారు.

# కాలుష్యం మాకు లాభాలు స్థానికేతరులకా

***బూడిద కాంట్రాక్ట్ ప్రైవేటీకరణ పై మండిపడ్డ స్థానికులు***

***బూడిద రవాణా కాంట్రాక్ట్ ఆపకుంటే ఉద్యమిస్తాం***



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ ఎన్టిటిపిఎస్ నుండి వెలువడే కాలుష్యం స్థానికులు భరిస్తుంటే బూడిద రవాణా నుండి లాభాలు స్థానికేతరులకు కట్ట పట్టడం దుర్మార్గమని తీవ్ర స్థాయిలో మండపడ్డారు పశ్చిమ ఇబ్రహీంపట్నం గ్రామ వాసులు. గురువారం నాడు ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ నాడు ఎన్టిటిపిఎస్ ఏర్పాటుకు భూములు అందించి అభివృద్ధికి సహకరించామని, కానీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా జెన్కో యాజమాన్యం తమను మోసం చేసిందని మండిపడ్డారు. కనీస ప్రాథమిక హక్కులను కూడా ఇవ్వకుండా విస్మరించిందన్నారు. స్థానిక నాయకులు రావి ఫణి మాట్లాడుతూ బూడిద కాలుష్యం వల్ల ఏంతో మంది ఇబ్బంది పడుతున్నామని, ముఖ్యంగా బూడిద చెరువుకు దగ్గర ఉన్న పశ్చిమ ఇబ్రహీంపట్నం ప్రజలు తీవ్ర కాలుష్య సమస్యతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. కనీసం ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా కాంట్రాక్టు కేటాయించడం తగదన్నారు. ఆదాయం ప్రైవేట్ సంస్థకి వెళ్తే అనారోగ్యాలు తాము భరించాలా అని ఆవేదన వ్యక్తం చేశారు. బూడిద చెరువు ద్వారా బూడిద రవాణా చేస్తూ స్థానికంగా ఉన్న ఎన్నో కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని, ఇప్పుడు బూడిద రవాణా కాంట్రాక్ట్ ను ప్రవేట్ సంస్థకు అప్పగిస్తే తాము ఏ విధంగా బతకాలో చెప్పాలని కోరారు. దీనిపై డాక్టర్ ఎన్టీటిపిఎస్ యాజమాన్యం పునరాలోచన చేయకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పశ్చిమ ఇబ్రహీంపట్నం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని గుంటుపల్లి కాజీపేట సమీపంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తుమ్మలపాలెం లో నివాసం ఉంటున్న మండల విజయ్ కుమార్ (38) మృతి చెందాడు. విజయ్ కుమార్ డ్రైవర్ గా పనిచేస్తుంటాడు ఉదయాన్నే డ్యూటీ కి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో విజయకుమార్ తలకు తీవ్ర గాయం అవటంతో సంఘటన సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. విజయకుమార్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. సీసీ కెమెరాల ఆధారంగా ప్రమాదానికి సంబంధించిన వాహనాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని గుంటుపల్లి సెక్టార్ ఎస్సై విజయలక్ష్మి తెలిపారు.

## పోలీస్ స్టేషన్ కు ఎల్ ఈ డి టీవీ బహుకరించిన పోక



**కనిగిరి సెప్టెంబర్ 11 వార్త ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ కు అవసరమైన ఎల్ఈడి టీవీ ని టి ఎన్ ఎస్ వి జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా పోకా నాయుడు మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాల ద్వారా నేరాలను పరిశీలించేందుకు ఎల్ఈడి టీవీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై టీ కిషోర్ బాబు ఎల్ఈడి టీవీ ని బహుకరించిన పోకా నాయుడు బాబును అభినందించారు.

## మునిసిపాలిటీ బకాయిలు వెంటనే చెల్లించండి

**ఎన్ టి టి పి ఎస్ సి ఈ కోరిన మున్సిపల్ ఛైర్మన్**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం నుండి కొండపల్లి మున్సిపాలిటీకి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని చీఫ్ ఇంజనీర్ శివ రామాంజనేయులు ను కోరారు కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందని, దానికి నిధుల కొరత ఉందని ఎన్ టి టి పి ఎస్ ని రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిధంగా కొండపల్లి మునిసిపాలిటీ పరిధిలో కాలుష్యం తగ్గించి పచ్చదనం పెంపొందినందుకు మొక్కలు నాటి వాటి రక్షణ ఏర్పాటు చేయాలని సీఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్,ఇన్చార్జి కమీషనర్ మౌస్మి గనియా, ఆర్వో రామకృష్ణ లు పాల్గొన్నారు.

## 11 వార్డు సచివాలయాలకు ప్రత్యేక అధికారులు

విజయవాడ, **సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి):**డయేరియా కేసుల నేపథ్యంలో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు 11 వార్డు సచివాలయాలకు సంబంధించి ఒక్కో సచివాలయానికి ఒక్కో ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ఆయా సచివాలయాల పరిధిలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య చర్యలు, అవసరమైన వారికి చికిత్స, గర్భిణీలు, వృద్ధులు, చిన్నారులపై ప్రత్యేక దృష్టి, సౌకర్యాల కల్పన వంటివాటిపై ప్రత్యేక అధికారులు దృష్టిసారిస్తారని, నిరంతరం పరిస్థితులను పర్యవేక్షిస్తారన్నారు. వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయానికి కూడా ఈ ప్రత్యేక అధికారులు కృషిచేస్తారని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## దివ్యాంగుల స్కూల్ నుండి విద్యార్థి అదృశ్యం

● పోలీసులు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు ● అనుమానాలకు తావిస్తున్న పాఠశాల యాజమాన్యం తీరు





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా నడుపుతున్న స్కూల్ నుండి విద్యార్థి అదృశ్యం అయ్యారని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెనుగంచిప్రోలు మండలం అనిగండ్ల గ్రామానికి చెందిన సన్నీ(16) అన్నమ్మ దివ్యాంగ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. ఈనెల ఎనిమిదో తేదీ నుండి కనిపించకుండా పోయాడు. కుమారుడు అదృశ్యమై మూడు రోజులైనా ఎలాంటి సమాచారం తెలియకపోవడంతో గురువారం స్కూలు ఎదుట ఆందోళనకు దిగారు. స్కూల్ నిర్వాహకులపై అనుమాన వ్యక్తం చేశారు. స్కూల్ యాజమాన్యమే తమ పిల్లాడిని ఏదో చేసిందని నిజాన్ని తేల్చాలని పోలీసులను కోరారు. ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్,ఎమ్మార్వో వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని తల్లిదండ్రులతో మాట్లాడారు. వెంటనే విచారణ వేగవంతం చేసి బాలుడు ఆచూకీ కనిపెడతామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. చెవిటి మరియు మూగవాడైన విద్యార్థి బయటికి ఎలా వెళ్లాడు, ఎక్కడికి వెళ్ళాడు అని ఎన్నో అనుమానాలకు సమాధానం లేకుండా పోయింది. అదృష్టం అయ్యే ముందు రోజు బాలుడిని పాఠశాల నిర్వాహకులు తీవ్రంగా కొట్టినట్లు, ఇక్కడ ఉండలేను వెళ్ళిపోతానని బాలుడు చెప్పినట్లు సహా విద్యార్థులు చెబుతున్నారు. ఇదే పాఠశాలపై గతంలో ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. అధికారులు విచారణ చేపట్టి గతంలో పాఠశాలను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ఇప్పుడు ఎలా నిర్వహిస్తున్నారు, అధికారులు ఇప్పటివరకు ఎందుకు దీనిపై చర్యలు తీసుకోలేదు అనే ప్రశ్నలకు సమాధానం లేవు. పాఠశాల నిర్వాహకులు అందుబాటులో వస్తేగానీ నిజా నిజాలు బయటికి రావు

## అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలి

**ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న**




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):** గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలని ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న సూచించారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించారు. వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సమర్పించారు. పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో ప్రస్తావించిన సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్ లో ఉన్నాయని, తాము ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. స్పందించిన ఎంపీపీ జ్యోత్స్న మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరిస్తేనే ప్రజాప్రతినిధులకు గౌరవం ఉంటుందన్నారు. అధికారులు.. ప్రజాప్రతినిధులకు సహకరించి సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కొన్ని నెలలుగా ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనాలు అందడం లేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ వేతనాలు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. దీనిపై ఎంపీడీవో సునీత శర్మ మాట్లాడుతూ సభ్యులకు పెండింగ్ గౌరవ వేతనాలు అందేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, అధికారులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ కి అండగా జనసేన- పోలిశెట్టి తేజ




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం లారీ ఓనర్స్ అసోసియేషన్ కు జనసేన అండగా ఉంటుందని ఆ పార్టీ మండల నాయకుడు పోలిశెట్టి తేజ తెలిపారు. బూడిద కాంట్రాక్టును రద్దు చేయాలని, స్థానిక లారీ యజమానులకు ప్రయారిటీ ఇవ్వాలని కోరుతూ లారీ యజమానులు తుమ్మలపాలెంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. వీరికి తేజ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూడిద రవాణా పై ఆధారపడి జీవనం సాగిస్తున్న స్థానిక లారీ డ్రైవర్లు, ఓనర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లోకల్ లారీ యజమానులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. కాలుష్య పీడత గ్రామాలకు ఎన్టీటీపీఎస్ యాజమాన్యం అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఉచిత బూడిదను అమ్మకానికి పెట్టిన యాజమాన్యం స్థానికుల పొట్ట కొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బూడిద టెండర్ నిర్వహణతో లారీ ఓనర్లు, డ్రైవర్లు ఉపాధి కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లారీ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు వేదికగా ఖమ్మం మహిళా మార్ట్



ఖమ్మం, సెప్టెంబర్ 11:

ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన లిమహిళా మార్ట్లి మూడు నెలల్లోనే విశేష ఫలితాలు సాధించింది. మహిళా సంఘాల కృషితో తయారైన ఉత్పత్తులకు మార్కెట్ లభించడంతోపాటు ఉపాధి అవకాశాలు పెరిగి, మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం లభించడమే కాకుండా, మధ్యవర్తుల అవసరం లేకుండా ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు సరుకులు నేరుగా చేరుతున్నాయి. సహజసిద్ధమైన, నాణ్యమైన ఉత్పత్తులపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ఈ మార్ట్ ద్వారా గ్రామీణ, పట్టణ మహిళలకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. ప్రజలు, వినియోగదారులు చూపుతున్న విశ్వాసం మహిళా మార్ట్ విజయానికి బలమైన పునాది అయింది. త్వరలో మరిన్ని కొత్త ఉత్పత్తులు, విభాగాలను ప్రవేశపెట్టే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**25 లక్షల విలువైన ఉత్పత్తుల కొనుగోళ్లు** ఇప్పటివరకు మహిళా సంఘాల నుండి 25 లక్షల విలువైన ఉత్పత్తులు కొనుగోలు చేశారు. సాధారణ రోజుల్లో సుమారు 35 వేల రూపాయల సేల్స్ ఉండగా, వారాంతంలో 50 వేల రూపాయలను దాటుతున్నాయి. ఇప్పటివరకు రూ.18.75 లక్షల అమ్మకాలు జరగగా, మూడు నెలల్లోనే మార్ట్ లాభాల బాటలో పయనిస్తోంది. నేరుగా విక్రయాలు జరపడం వల్ల ఉత్పత్తిదారులకు లాభం అదే విధంగా వినియోగదారులకు సరసమైన ధర లభిస్తోంది.

**వెయ్యికి పైగా మహిళా సంఘాల ఉత్పత్తులు** ఈ మార్ట్లో 20 మండల సమాఖ్యల 95 మహిళా సంఘాల చే ఉత్పత్తి అయిన బియ్యం, బెల్లం, తేనే, మసాలా పొడులు, గానుగ నూనెలు, పూజా సామాగ్రి, పప్పులు, పిండులు, మిల్లెట్స్, చేనేత వస్త్రాలు, మట్టి పాత్రలు, వెదురు ఉత్పత్తులు, క్లీనింగ్ ప్రొడక్టులు, హస్తకళా వస్తువులు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. మహిళా సంఘాలు స్వయంగా తయారు చేయడం వల్ల నమ్మకమైన, నాణ్యమైన వస్తువులు తక్కువ ధరలలో వినియోగదారులకు చేరుతున్నాయి.

**ప్రత్యేక ఆకర్షణగా టీ క్యాంటీన్** వినియోగదారుల రాక పెరగడంతో లిటీ క్యాంటీన్లిను కూడా ఏర్పాటు చేశారు. రోజుకు సుమారు 4 నుండి 5 వేల రూపాయల సేల్స్ నమోదు అవుతోంది.

**వేలాది మహిళలకు ప్రత్యక్ష -పరోక్ష ఉపాధి** మహిళా మార్ట్లో ప్రస్తుతం ఐదుగురు మహిళలు %-% భవాని, రజని, త్రివేణి, నాగలక్ష్మి, రజని పనిచేస్తున్నారు. వీరు కార్పొరేట్ స్థాయిలో మార్ట్ను విజయవంతంగా నడుపుతూ కుటుంబ ఆదాయానికి తోడ్పడటమే కాకుండా జిల్లా ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తున్నారు. పరోక్షంగా వందలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. ఉత్పత్తి, ప్యాకేజింగ్, రవాణా వంటి విభాగాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి వేలాది మందికి జీవనోపాధి కలుగుతోంది.

**మహిళా సాధికారతకు ప్రభుత్వ వినూత్న అడుగులు** మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం లిఇందిరా మహిళా శక్తిలి కార్యక్రమాన్ని అమలు చేస్తూ మహిళా సంఘాలను వ్యాపారావేత్తలుగా తీర్చిదిద్దుతోంది.

## ఘనంగా కొక్కిలిగడ్డ కోదండరాం సంస్మరణ సభ.



**మచిలీపట్నం సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొక్కిలిగడ్డ కోదండరాం సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు కొక్కిలిగడ్డ పోతురాజు మాట్లాడుతూ మా నాన్న కొక్కిలిగడ్డ కోదండరాం భౌతికంగా దూరమైన మానసికంగా మన అందరితో ఉన్నారని అన్నారు. చిన్నతనం నుండి సమాజం అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. కోస్తా రైల్వే లింక్, మచిలీపట్నం పోర్ట్ స్థాపనకు అనేక సార్లు నిరాహార దీక్ష చేసిన ఘనత ఆయనకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖులు, పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కోదండరాం భార్య, కోడలు కొక్కిలిగడ్డ హేమలత, మనుమడు, మనవరాలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ కు ఎంపీపీ సత్కారం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా పాలక మండలి ఏర్పడిన కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చట్టుకుదురు శ్రీనివాస్ లను ఎంపిపి పాలడుగు జ్యోత్స్న ఘనంగా సత్కరించారు. ఇటీవల వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ నియామకమైన మహాలక్ష్మి కూడా సన్మానించారు.కొండపల్లి మునిసిపాలిటీ చైర్మన్ ఎన్నిక జరిగిన తర్వాత మొట్టమొదటి సర్వసభ్య సమావేశానికి వీరిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ మునిసిపాలిటీ తో పాటు మండల అభివృద్ధికి కూడా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.అందరం కలిసి ప్రజా సంక్షేమానికి కలిసి కట్టుగా పనిచేద్దామని అన్నారు. అనంతరం ఎంపీపీ జన్మదిన సందర్భంగా పాలడుగు జోష్న దంపతులను చైర్మన్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సునీత శర్మ, మండలం లోని సర్పంచ్ లు, ఎంపిటిసి, పాలడుగు దుర్గాప్రసాద్, గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ పాలడుగు జోత్స్న జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పాలడుగు జోత్స్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఇబ్రహీంపట్నం మండల ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు. మండల కార్యాలయంలో ఎంపీపీని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేతనకొండ సర్పంచ్ రెంటపల్లి నాగరాజు, గుంటుపల్లి సర్పంచ్ బొమ్ము భాగ్యలక్ష్మి, ఈలప్రోలు సర్పంచ్ రంగయ్య, జూపూడి సర్పంచ్ కాకి దేవ మాత,మండల కో-ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగుల్ మీరా, ఎంపీటీసీ సభ్యులు పులి సువర్ణ రాజు, ఎండిఓ సునీత శర్మ, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అధికారులు, పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ గా రాజ బాబు





**కనిగిరి సెప్టెంబర్ 11 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ గా రాజబాబు నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ గురువారం సాయంత్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు కలెక్టర్ గా విధులు నిర్వహించిన తమీమ్ అన్సారియ తన మార్కు పాలన సాగించారు. పలు సమీక్షల ద్వారా అధికారులకు సూచనలు చేస్తూ జిల్లా అభివృద్ధిలో ఆమె తనదైన శైలిని ప్రదర్శించారు.

## అమరవీరుల స్మృతి వనాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్ సెప్టెంబర్ 11 వార్తా ప్రభ ప్రతినిధి** .భూమి కోసం విముక్తి కోసం దోపడికి వ్యతిరేకంగా తిరగబడి అసువులు బాసిన అమరవీరుల స్మారకార్థం ఇంద్రవెల్లిలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలన్నది ఇక్కడి గిరిజనుల చిరకాల స్వప్నమని,ఎట్టకేలకు ఆ కల నెరవేరిందని పర్యాటక, సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

# అన్ని పార్టీలకూ సవాల్‌గా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

● ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధాన అస్త్రాలు ● అన్ని పార్టీలకూ సవాల్‌గా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ● రోజురోజుకూ వేడెక్కుతున్న రాజకీయ పరిణామాలు

**హైదరాబాద్: సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అన్ని పార్టీలూ సవాల్‌గా తీసుకోవడంతో రాజకీయ పరిణామాలు వేడెక్కుతున్నాయి. బుధవారం నియోజకవర్గంలోని రహ్మత్‌నగర్ డివిజన్ పార్టీ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పలువురు ముఖ్య నాయకులతో పాటు మాగంటి గోపీనాథ్ భార్య సునీత కూడా పాల్గొన్నారు. మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ స్థానం ఖాళీ అయినందునే ఈ ఉప ఎన్నిక జరుగుతుండటం తెలిసిందే.గోపీనాథ్ ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఎవరికే ఆపద వచ్చినా అండగా ఉండేవారని, ఆయన మరణంతో అనుకోకుండా వచ్చిన ఈ ఎన్నికలో మాగంటి కుటుంబానికి ప్రజలంతా అండగా ఉండాలని కేటీఆర్ పిలువపునివ్వడంతో పాటు, తనకు అండగా నిలవాలని సునీత కూడా కోరడంతో ఇక ఆ నియోజకవర్గ అభ్యర్థిగా ఆమె పేరు ప్రకటించడం లాంఛనప్రాయమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గోపీనాథ్ మరణం వల్ల సానుభూతి పవనాలు బీఆర్ఎస్‌కు ఉపకరించగలవా..? అనే చర్చలు జరుగుతున్నాయి.

**సిట్టింగ్ సీటును నిలుపుకోవాలని** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మరణంతో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచి శ్రీగణేశ్ గెలవడంతో, బీఆర్ఎస్ సిట్టింగ్ సీటును కోల్పోయింది. ఇప్పుడు గోపీనాథ్ మరణంతో జరుగుతున్న ఈ ఎన్నికలో ఘన విజయంతో ప్రజలు తమ వెంటే ఉన్నారని, తిరిగి జైత్రయాత్ర ప్రారంభించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలు, హైడ్రా కూల్చివేతలవంటివి అస్త్రాలుగా మలచుకోవాలని భావిస్తోంది.



**కాంగ్రెస్‌కు రెఫరెండం** ఇక ఈ ఎన్నికలో గెలుపు కాంగ్రెస్‌కు రెఫరెండంగా పలువురు భావిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి త్వరలో రెండేళ్లు పూర్తి కానున్న నేపథ్యంలో ఇతర ప్రతిపక్ష పార్టీలు సైతం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడం ద్వారా రాబోయే రోజుల్లో గెలిచేది తామేనని చెప్పేందుకు ఎవరి వ్యూహాల్లో వారున్నారు.

**పార్టీల వ్యూహం ఇలా..**కాంగ్రెస్: ఈ ఎన్నికలో గెలుపు ద్వారా తమ పాలన కు ప్రజల రెఫరెండం అని బలంగా చెప్పవచ్చని భావిస్తూ ఇప్పటికే కొన్ని వ్యూహాలు అమలు చేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీఅధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జిమీనాక్షి నటరాజన్ వంటి నేతలు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు.ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్‌లకు నియోజకవర్గంలోని డివిజన్ల బాధ్యతలు అప్పగించి, బూత్ స్థాయి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు, పేదలకు సన్నబియ్యం సహా ఇతర హామీల అమలు వంటి అంశాలను ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు.

**బీజేపీ:** ఈ ఎన్నికలో గెలవడం ద్వారా పజ్రలు తమ వైపు మొగ్గుచూపుతున్నారని చెప్పడంతో పాటు రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారం తమదేనని బీజేపీ చెప్పాలనుకుంటోంది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు దాకా నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్పొరేటర్లతోనూ ముమ్మర ప్రచారం నిర్వహిస్తోంది. ఈ ఎన్నిక కోసం మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి బూత్‌స్థాయిలో సమన్వయం చేస్తోంది.

**బీఆర్ఎస్ :** సిట్టింగ్ సీటు కావడంతో బీఆర్ఎస్ ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడం కోసం కృషి చేస్తోంది.గోపీనాథ్ మరణంతో ప్రజల్లో ఏర్పడిన సానుభూతి ఉపకరిస్తుందనే మాగంటి సునీత తమ అభ్యర్థి అనే సంకేతాలిచ్చింది.మాగంటి గోపీనాథ్ వరుసగా మూడు పర్యాయాలు గెలిచిన నేపథ్యం ఉంది. మాగంటి గోపీనాథ్ సంస్మరణ సభల ద్వారా పార్టీ ఐక్యతను చాటుతోంది.సునీత ఇప్పటికే ఇంటింటి ప్రచారం ప్రారంభించి, తన భర్త చేసిన సేవలను గుర్తు చేస్తూ ప్రజలతో మమేకమవుతోంది. తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కేటీఆర్ స్వయంగా పాల్గొనడం, పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశంతో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్న వారిని గుర్తించి తమవైపు తిప్పుకోవాలనే యోచనలో ఉంది.

**మజ్లిస్:** జూబ్లీహిల్స్‌లో మైనారిటీ ఓటర్లు కీలకంగా ఉండటంతో, మజ్లిస్ మద్దతు పెను ప్రభావం చూపనుంది. మజ్లిస్ పోటీ చేస్తుందా, కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తుందా చూడాల్సి ఉంది.

## నేడు ఏఐతో నేర నిరోధకతపై జాతీయ సదస్సు

**- ఎస్‌పీఏ సంచాలకులు ప్రొఫెసర్ డా. రమేష్ శ్రీకొండ**

**విజయవాడ, సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో సమగ్ర భద్రతా విధానాల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ), అర్బన్ ప్లానింగ్ అండ్ డిజైన్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శుక్రవారం ఎన్విరాన్‌మెంటల్ డిజైన్, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా నేర నిరోధకతపై జాతీయ సదస్సు జరగనున్నట్లు ఎస్‌పీఏ సంచాలకులు ప్రొఫెసర్ డా. రమేష్ శ్రీకొండ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ)లోని కృష్ణవేణి సభాగారంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సదస్సు జరుగుతుందన్నారు. ఆధునిక ఆర్కిటెక్చర్ డిజైన్లు, సామాజిక భాగస్వామ్యాన్ని వ్యూహాత్మకంగా ఉపయోగించడం ద్వారా నేరాలు తగ్గించడం, ప్రజల శ్రేయస్సును మెరుగుపరచడం ఈ సదస్సు లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సదస్సుకు 20 అంశాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్ ముఖ్య అతిథిగా, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు, ఎస్‌పీఏ (ఢిల్లీ) డైరెక్టర్ ప్రొఫెసర్ డా. వీరేంద్ర కుమార్ పాల్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. పట్టణ భద్రతలో కీలకమైన ప్రణాళిక, పోలీసింగ్, సాంకేతిక నిపుణులను ఈ సదస్సు ద్వారా ఒకేవేదికపైకి తీసుకొచ్చేందుకు వీలవుతుందన్నారు. ప్రధానంగా ఈ సదస్సు స్మార్ట్ సర్వైలెన్స్, ఆర్కిటెక్చర్ జోక్యాలు, ఇంటెలిజెంట్ సైన్‌బోర్డులు, ఏఐ సమన్వయంపై దృష్టిసారిస్తుందని డా. రమేష్ శ్రీకొండ తెలిపారు.

# సమగ్ర ఇంధన సామర్థ్యం చారిత్రక బాధ్యత

● ఉజాలా ద్వారా రూ. 20 వేల కోట్ల మేర విద్యుత్ బిల్లుల ఆదా ● అదే తరహాలో ఎంఎస్‌ఎంఈల్లో అదితి పథకం మంచి ఫలితాలనిస్తుంది ● పర్యావరణ పరిరక్షణకోసం చేపట్టిన మూసీ నది పునరుద్ధరణకు దోహదం ● ఆర్థిక వృద్ధి, ఉద్యోగాల కల్పనతోపాటు భూతాపాన్ని తగ్గించడంలో ఉపయుక్తం ● అందుకే ఇంధన సామర్థ్య చర్యలను అందరూ ఉద్యమంలా చేపట్టాలి ● తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ ఎంజీ గోపాల్ పిలుపు



**హైదరాబాద్ : సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నానాటికి దేశంలో పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించడంలో భాగంగా ఇంధన-సమర్థవంతమైన సాంకేతికతలను స్వీకరించడానికి అన్ని ప్రభుత్వాలు సమగ్ర వ్యూహాన్ని అనుసరించాలని తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ ఎంజీ గోపాల్ పిలుపునిచ్చారు. బీఈఈ దక్షిణాది రాష్ట్రాల మీడియా సలహాదారు వివిధ రంగాల ప్రముఖులతో ఇంధన సామర్థ్య చర్యల అమలుపై చేస్తున్న సంప్రదింపులలో భాగంగా విజిలెన్స్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న గోపాల్‌ను కలిసి చర్చించారు. పట్టణాభివృద్ధి, పర్యావరణ రంగంలో అనేక సంవత్సరాలు సేవలందించిన ఎంజీ గోపాల్ ఇంధన-సమర్థవంతమైన సాంకేతికతలను స్వీకరించడంలో ఎంఎస్‌ఎంఈలకు మద్దతు ఇవ్వడానికి రూపొందించిన అసిస్టెన్స్ ఫర్ డిప్లాయిమెంట్ ఆఫ్ ఎనర్జీ ఎఫిషియంట్ టెక్నాలజీ ఇన్ ఇండస్ట్రీస్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ (అధితి) పథకంతో సహా వినూత్న పర్యావరణ, ఇంధన సామర్థ్య కార్యక్రమాలపై ఆయన అభిప్రాయాలను సేకరించారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, పోటీతత్వాన్ని పెంచడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఈ పథకం యొక్క ఉపయోగాలను ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా ఎంజీ గోపాల్ మాట్లాడుతూ ఇప్పటికే ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు చేస్తున్న కృషిని గుర్తుచేస్తూ అన్ని రాష్ట్రాల్లో దీనిని ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 35 సంవత్సరాలకు పైగా సేవ చేసిన సీనియర్ అధికారిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ ఉద్యమాన్ని ముందకు తీసుకెళ్లేందుకు ప్రజల భాగస్వామ్యంతోపాటు విద్యుత్ వినియోగదారుల అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మెరుగు పడటంతోపాటు పర్యావరణ పరిరక్షణకు చేయూతనిచ్చినట్లవుతుందని అన్నారు. దేశంలో 2030 నాటికి ఒక బిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతోపాటు 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కమిషనర్ వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో అందునా మరీ ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఈ జాతీయ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇంధన సామర్థ్య చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి నిర్దిష్ట కార్యాచరణతో అమలు చేస్తే ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రమే 20 శాతం కార్బన్ ఉద్గారాలను తగ్గించడం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉజాలా పథకం మంచి ఫలితాలనిచ్చింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉజాలా, ఇ-మొబిలిటీ వంటి వివిధ విద్యుత్ పొదుపు కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాలు పర్యావరణ, ఆర్థిక స్థిరత్వానికి రాష్ట్రం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయని చెప్పారు. మరీ ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన మూసీ నది ప్రక్షాళణలో ఇది మరింతగా దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా ఇది ఆర్థిక ఉత్ప్రేరకంగా కూడా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ స్థిరత్వంపై ప్రధాన ప్రభావాన్ని చూపడంతోపాటు కాలుష్యాన్ని గణనీయంగా తగ్గిస్తుందని అన్నారు. ఈఈఎస్ఎల్ ఉన్నత్ జ్యోతి కింద ఉజాలా పథకం ద్వారా అందరికీ ఎల్ఈడీ బల్బులు పథకం విజయాన్నిఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో విద్యుత్ మంత్రిత్వ శాఖ 2015 నుండి గృహాలకు ఈ పథకం కింద ఎల్ఈడీ బల్బులను అందించడం ద్వారా దాదాపు రూ. 20 వేల కోట్లకు పైగా విద్యుత్ బిల్లులను ఆదా చేసినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయని బీఈఈ మీడియా సలహాదారు చెప్పారు. దీనిపై స్పందించిన ఎంజీ గోపాల్ మాట్లాడుతూ, భూతాపాన్ని కాపాడుతూ జీవనోపాధిని మెరుగుపరచడంలో ఇంధన సామర్థ్యం యొక్క ప్రాముఖ్యతకు ఈ పథకం ద్వారా అంకురార్పణ జరిగినట్లు వివరించారు. పునరుత్పాదక, ఇంధన-సమర్థవంతమైన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం వల్ల ఉద్యోగాలను సృష్టించడం, సహజ వనరులను సంరక్షించడం, కాలుష్యాన్ని తగ్గించడం సాధ్యమవుతుందన్నారు. దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వాన్ని నిర్ధారించే కార్యక్రమాలకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థలు సహా అన్ని ఎస్‌డీఏలకు పంపిన సమాచారంలో బీఈఈ కార్యదర్శి మిలింద్ డియోర్ ఎనర్జీ ఎఫిషియెన్సీ కార్యక్రమాల అమలును తీవ్రతరం చేయాలని సూచించారు. అలాగే అదితి పథకం విజయవంతం కావడానికి రాష్ట్ర స్థాయిలో రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని కోరారు. ప్రభుత్వ, ప్రజా భవనాలలో ఇంధన సామర్థ్య చర్యలు అమలులో మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఒడిశాలతో పాటు తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని బీఈఈ మీడియా సలహాదారు తెలిపారు.

## బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి - కెనరా బ్యాంక్ మేనేజర్



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 11( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని గుమ్మడిదుర్రు గ్రామ రైతు సేవ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన జనసురక్ష సేవ సదస్సులో కెనరా బ్యాంక్ మేనేజర్ ఐక్య మరియు వెలుగు డ్వాక్రా ఏపీఎం రమణ,సి.సి. శివపార్వతి, రీజనల్ కోఆర్డినేటర్స్ పాల్గొని ఖాతాదారులు వారి యొక్క బ్యాంక్ అకౌంట్ నందు కనీసం 500 వందలు రూపాయలు ప్రతి సంవత్సరం చెల్లించినట్లయితే 6 లక్షల వరకు బీమా ఇన్సూరెన్స్ వస్తుందని తెలియజేసారు.**బీమా వివరాలు** 18 సంవత్సరాల నుండి 59 వరకు 436 రూపాయలు జమ చేస్తే సాధారణ మరణమునకు 2 లక్షల వరకు బీమా వస్తుంది. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు 20 రూపాయలు జమ చేస్తే ప్రమాద మరణం 2 లక్షల వరకు వస్తుందన్నారు.ఎటిఎం రూపే కార్డు వాడుతున్న వారికి 2 రెండు లక్షల వరకు బీమా వర్తిస్తుందనీ,ఇలా కుటుంబంలో ప్రతి ఒక్కరు కూడా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ పొన్నం బాలాజీ మాట్లాడుతూ మన గ్రామంలోని చాలామంది చాలా తక్కువ వయస్సు వారు వివిధ కారణాలతో చనిపోవడం జరిగింది. కానీ ఎటువంటి ఇన్సూరెన్స్ లేకపోవటం వలన వారి కుటుంబానికి ఏమి చేయలేని పరిస్థితి దయచేసి ప్రతి ఒక్కరు కూడా ఇన్సూరెన్స్ చేరాలని కోరారు.అలాగే గ్రామ టిడిపి సీనియర్ నాయకులు పొందూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇవే కాకుండా బ్యాంకులో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా వివిధ రకాల లోన్లను మా గ్రామంలో అర్హత ఉన్నవారికి ఉన్నవారికి లోన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు డ్వాక్రా యానిమేటర్స్ సిహెచ్ వరలక్ష్మి, జి స్నేహలత, యు.దానమ్మ, పి మౌనిక, బీమా సఖి అల్లూరి రుక్మిణి, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయించే సూరీడు సురవరం

● ఉన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం.... ● నమ్మిన సిద్ధాంత కోసం అలుపెరగని పోరాటం...... ● ప్రజా సమస్యల పరిష్కారమే ఊపిరిగా ఉద్యమాలు.... ● పార్టీలు వేరైనా నాయకులతో స్నేహ సంబంధాలు... ● అయన ఆశయాలకు పున రంకితం అవుదాం... ● సురవరం సంస్మరణ సభలో వివిధ పార్టీ నేతలు పిలుపు

**విజయవాడ:సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి** ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేసి, ప్రజల గుండెల్లో ఉదయించే సూరీడుగా భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు సురవరం సుధాకరరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని వివిధ రాజకీయ పార్టీల నేతలు కొనియాడారు. ఆనారోగ్య కారణంగా ఇటీవల మరణించిన సురవరం సుధాకర్‌రెడ్డిని స్మరించుకుంటూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సంసర్మణ సభ విజయవాడలోని దాసరిభవన్‌లో గురువారం ఘనంగా జరిగింది. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అధ్యక్షత వహించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, వైసీపీ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ, టీడీపీ పోలీట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, సీపీయం మాజీ రాష్ట్ర కార్యదర్శి మధు తదితర నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన







తెలుగు నేలపై...వెలచిన సురవరమా...మరణమైన జననం గల మానవత సురవరమా అనే పాట వింటున్న వీక్షకుల గుండెలు బరువెక్కాయి. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై పోరాడి అజాతశత్రువుగా సురవరం సుధాకర్‌రెడ్డి నిలిచిపోయారని స్పష్టం చేశారు. తెలంగాణాలో జన్మించిన ఇరు రాష్ట్రాల ప్రజలతో చెరగని అనుబంధాన్ని కలిగియున్న ఏకైక నాయకుడన్నారు. కమ్యూనిజం సిద్ధాంతాల ఆశయ సాధన కోసం పనిచేసిన కుటుంబ నేపధ్యం నుండి వచ్చిన సురవరం విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొని తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు మరింత ఉన్నతంగా ఎదగాలని ఆ దిశగా కృషి చేసేవారని తెలిపారు.తాను పార్టీ జిల్లా కార్యదర్శిగాను, రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగాను, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎదగడానికి సురవరం ప్రోత్సహం ఎంతో ఉందన్నారు. నిబద్ధతతో, వ్యక్తిత్వంతో రాజకీయాలు చేయడంతో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, చివరికి బీజేపీకి చెందిన నాయకులు కూడా హైదరాబాద్‌లో జరిగిన సంస్మరణ సభలో పాల్గొని ఆయన సేవలను కొనియాడారని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రజలు పక్షంగా పోరాడిన సురవరం సుధాకర్‌రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అరుదైన గౌరవం ఇచ్చి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించిందన్నారు. కార్మిక సేవలు ఉన్నంత వరకు స్థిరస్థాయిగా ప్రజల్లో ఎల్లప్పుడు గుర్తుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ 60సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిబద్ధతతో అదే సిద్ధాంతాన్ని నమ్ముకుని చివరి వరకు కొనసాగిన నాయకుడు సురవరం అన్నారు. పార్టీ , నాయకుల పరంగా ఎన్నో అవమానాలు, కష్టాలు వచ్చిన చెరగని చిరునవ్వుతో ముందుగు సాగేవారని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంచి సత్సంబంధాలు ఉన్నాయని, బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంలో ప్రాణాలు సహితం లెక్కచేయకుండా ఉద్యమించారని గుర్తు చేశారు. ఆ ఉద్యమంలో పోలీసుల కాల్పుల్లో కార్యకర్తలు మరణానికి కారణం సురవరమని అప్పటి ప్రభుత్వం కేసు నమోదు చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అసెంబ్లీలో తీర్మానం చేసి రాజశేఖర్‌రెడ్డి రద్దు చేయించారని తెలిపారు. సమస్యలపై ఎవరైనా వినతిపత్రాలు తీసుకువస్తే పరిశీలించి నిర్ణయం తీసుకునేవారని, సురవరం తీసుకువచ్చిన వినపత్రాలను పరిశీలించుకుండా సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకునేవారని తెలిపారు. ఆయన లెవనెత్తే సమస్యలు ప్రజల మేలు కొరకేనని వాటిని పరిశీలించవలిసిన అవసరం లేదని రాజశేఖర్‌రెడ్డి అనేవారని గుర్తు చేశారు. యుపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పుడు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా వ్యహారిస్తూ కార్మిక, కర్షకులకు చెందిన అంశాలపై దృష్టి సారించి హక్కులు సాధనకు కారణమైయ్యారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను వ్యతిరేస్తూ సీపీఐ విశాలాంధ్ర కోసం గట్టిగా నిలబడిరదని, దీంతో సువరం పోరాడారని తెలిపారు. విభజన అనంతరం యూపీఏ మహాసభ గుంటూరులో ఏర్పాటు చేసినప్పుడు సమైక్యాంధ్ర కోసం ప్రజలు ఆకట్టుకునే విధంగా అద్భుతంగా ప్రసంగించారని తెలిపారు. ఒక ఉద్యమ ధీరుడు ఆయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైసీపీ శాసనమండలి పక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సీపీఐ నాయకత్వంతో తనకు అనుబంధం ఉందని, నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడిన సురవరం గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలు సమాజానికి ఎంతో అవసరం అన్నారు. చిన్న చిన్న భిన్నప్రాయాలు ఉన్న ఉభయ కమ్యూనిస్టు పార్టీల సిద్ధాంతాలు నేటి సమాజానికి అందించాలని పిలుపునిచ్చారు. టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్ధి దశ నుండి చివరకు పార్టీ కోసం పనిచేశారని తెలిపారు. జిల్లా స్థాయి నుంచి దేశ స్థాయి వరకు అగ్ర నాయకుడుగా ఎదిగి ప్రజలు పక్షంగా ఉద్యమాలు చేశారని తెలిపారు. చనిపోయిన తరువాత ప్రజల మనస్సుల్లో ఉన్నవాడే నిజమైన నాయకుడని ఆ కోవకు చెందినవారే సురవరం అని తెలిపారు. ఎన్టీఆర్‌తో అనుంబధం ఉందని ఎన్టీఆర్ జీవిత చరిత్ర పుస్తకం వ్రాసే క్రమంలో ఆయను కలవడం జరిగిందని ఎంతో అనారోగ్యంగా ఉన్నా అందరికంటే ముందే తొలిపలుకులు వ్రాశారని తెలిపారు. పార్టీ ఆశయాలు కోసం చివరి వరకు పోరాడటమే కాకుండా చనిపోయిన తరువాత కూడా 4.50ఎకరాలు తన సతీమణి, కుమారులు పేదప్రజలకు పంపిణీ చేయడం సిద్ధాంతాల గాలి కొనసాగుతోందని చెప్పారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ పార్టీలు వేరైన సురవరంతో ఉన్న అనుబంధం విలువైనదని, నేటి సభకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరవడం అందుకు నిదర్శనం అన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ఈ స్థాయి గుర్తింపు రావడానికి సురవరం కృషే కారణమని, నిరుపేదలు, దళితులు, బలహీనవార్గల పక్షంగా ఆయన నిలిచారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో నేడు మానవత విలువలు నశించిపోతున్నాయని, మతోన్మాదం, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని ప్రజలపై మోపి పాలిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని నడిపించేది ఆర్ఎస్ఎస్ అని, ప్రధాని మోదీ కేవలం బొమ్మ మాత్రమేనని తెలిపారు. స్వాతంత్ర్య ఉదమ్యానికి శ్రీకారం చుట్టిందే కమ్యూనిస్టులని, ఎన్నో జమిందారు ఉద్యమాలు చేపట్టి దేశానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఎంతోమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు బ్రిటీషు పాలనలో జైలుకు పంపడం జరిగిందన్నారు. మతోన్మాదం దేశానికి ఎంతో ప్రమాదమని బీజేపీ పాలనలో రాష్ట్రంలో 250 హిందు సంస్థలు పుట్టుకోచ్చాయని, దీనిపై ప్రతిఒక్కరిలో చర్చ జరగాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, వైసీపీ నాయకులు గౌతంరెడ్డి, సీపీఐ న్యూ డెమోక్రసీ నాయకులు ప్రసాద్, సీపీఐ (ఎంఎల్ ) నాయకులు, జనచ్కైతన్య వేదిక వ్యవస్థాపకులు లక్ష్మాణరెడ్డి తదితరులు ప్రసగించారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ వందన సమర్పణ చేశారు. అనంతరం పలు విప్లవ గేయాలతో ఓ బాలిక చేసిన నృత్యం వీక్షకులలో పోరాట స్ఫూర్తిని రగిలించింది. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ హరినాథ్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు పి దుర్గాభవానీ, సురవరం సుధాకర్‌రెడ్డి తనయుడు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహరావు తదితర నాయకులతో పాటు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారాం కోసం పరితపించేవారు. సురవరం సుధాకర్‌రెడ్డిా సతిమణి విజయలక్ష్మి**

తన రాజకీయ జీవిత ప్రస్తానంలో నిబద్ధతతో ప్రజా సమస్యల పరిష్కారాం కోసం పరితపించేవారని సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మీ తెలిపారు. ఆ విధంగా జిల్లా స్థాయి నుంచి దేశ స్థాయి రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించి అన్ని పార్టీలను ఐక్యం చేసి విద్యుత్ ఫలాలు ప్రజలకు అందడానికి పోరాటం చేశారని తెలిపారు. పార్టీ ఆశయాలు, ప్రజల పట్ల నిబద్ధతతో పోరాటాలు స్ఫూర్తిగా నిలిపిన ఆయన ఆశయాలను అందిపుచ్చుకుని యువతకు పోరాటాల విద్య పట్ల ఆసక్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

**సురవరం ఉద్యమ పాఠశాలకు కోటి విరాళం**
**విశ్రాంత ప్రొఫెసర్ నరసింహారావు దంపతులు ప్రకటన**

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి 55సంవత్సరాలు రాజకీయ ప్రస్తానంతో ప్రజల పక్షంగా పోరాడిన యోధుడు, గొప్ప నాయకుడు సురవరం అని విశ్రాంత ప్రొఫెసర్ నరసింహారావు అన్నారు. ఉన్నతమైన వ్యక్తిత్వంతో సామాన్యమైన జీవితాన్ని గడిపారని గుర్తు చేశారు. దేశంలో మారుతున్న రాజకీయాలు పరిస్థితులు గందరగోళంగా మారాయని, నాటి ఉద్యమ పోరాట స్ఫూర్తి లేకపోవడం దురదృష్టకరమన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి పోరాట స్ఫూర్తితో ఉద్యమ పాఠశాలను నెలకొల్పేందుకు , అందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తొలుత కోటి రూపాయిలు విరాళాంగా ఇస్తున్నానని ఈ సభలో ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు అభినందనలు తెలియ చేశారు.

# సృజనాత్మక ఆలోచనే విజయానికి సోపానం



**గుడివాడ,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** మూస పద్ధతిలో కాకుండా సృజనాత్మకంగా ఆలోచన చేయటం వలన విషయావగాహనను పెంపొందించుకోవచ్చని ఎ.జె.కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ డి.ఎస్.ఎన్ శాస్త్రి పేర్కొన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో గురువారం సృజనాత్మక ఆలోచన ధోరణులు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ డి.ఎస్.ఎన్. శాస్త్రి విద్యార్థులను ఆలోచింపచేస్తూ పోటీపరీక్షలలో వివిధ టెక్నిక్ లను ఉపయోగించి విజయాలను సాధించవచ్చని పేర్కొన్నారు. దీనిలో భాగంగా విద్యార్ధులకు బాషా వైకుంఠపాళి ఆట ఆడుతూ బాషా అంశాలను సులభంగా నేర్చుకోవచ్చని విద్యార్థులను ఆడిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. జె. ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బి ఎస్.ఎస్ పద్మజ మరియు అధ్యాపకులు సి. హెచ్ ప్రకాష్, డాక్టర్ డి ఎస్ ప్రత్యూష, వి సువర్ణ లక్ష్మి, ఎ. సునీత, ఎన్. నాగలక్ష్మి, ఎ. సుశీల, వి. గోపి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ జిల్లా ప్రముఖులు ఉపద్రష్ట.. సౌజన్యంతో విద్యార్థినీలకు సైకిల్స్ పంపిణి



**గుడివాడ,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో లయన్స్ జిల్లా ప్రముఖులు ఉపద్రష్ట రాంబాబు జన్మదిన సందర్భంగా సేవా మహోత్సవం లో భాగంగా గంగాధరపురం లోని హై స్కూల్ నందు పుట్టినరోజు వేడుకలు మరియు సమావేశములు హెడ్మాస్టర్ బి. నాగేశ్వరరావు సమక్షంలో ఘనంగా నిర్వహించబడినది. ఈ సందర్భంగా 12 మంది విద్యార్థినులకు జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తుమ్మల రమేష్ బాబు చేతుల మీదుగా సైకిల్స్ పంపిణీ చేయడం జరిగింది. తదుపరి రాంబాబు వితరణతో స్కూల్ విద్యార్థులకు భోజనంలో పెరుగు అరటిపండ్లు మరియు ఐస్క్రీం తరువాత రాంబాబు జన్మదినం పునస్కరించుకొని ప్రగతి సభ్యులకు, స్కూల్ టీచర్లకు వారి ఇంటివద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖులు లైన్స్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సర్వీసెస్ లయన్ తుమ్మల రమేష్ బాబు, విశిష్ట అతిధి యువిఆర్కె ప్రసాద్, జడ్సి ఉప్పలపాటి సతీష్, అధ్యక్షులు మాదల సురేష్, సెక్రెటరీ పామర్తి కేశవరావు, జాయింట్ సెక్రెటరీ ఉ రిటి రామారావు, ఉపద్రష్ణ రాంబాబు, సనక సుబ్బారావు, కె. వి. రమణ, యమ్. వీర శేఖర్, కె. వి. చైతన్య కుమార్, మల్లంపల్లి వెంకట్రావు, రామదేని వేణుబాబు, నల్లూరి శేషగిరిరావు, ఎం సి హెచ్ నారాయణ రెడ్డి, రావి నవీన్, అట్లూరి శశి తదితరులు హాజరయ్యారు.

# 14న విఘ్నేశ్వర ఆలయంలో అన్నసమారాధన




**గుడివాడ,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** మెయిన్ రోడ్ లోని విఘ్నేశ్వరాలయంలో ఈనెల 14 తేది ఆదివారం ఉదయం చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా బారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు), కమిటీ ఛైర్మన్ సాయన రాజేష్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున విచ్చేయాలన్నారు. దాతలు, వితరణ శీలురు వదాన్యులు తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాలు విజయవంతమయ్యేందుకు సహకరించిన పట్టణ ప్రజలకు దేవాదాయశాఖ అధికారులకు, ఆలయ సిబ్బందికి ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

**వాసవి జాగృతి క్లబ్ వారిచే 50 కేజీల పంచదార వితరణ..** ఈనెల 14వ తారీకున విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి 50 కేజీల పంచదారని వాసవి జాగృతి క్లబ్ గుడివాడ క్లబ్ సభ్యుల సహకారంతో దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ వీరమాచినేని శైలజ కి అందజేస్తున్న దృశ్యం.. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శేగు వెంకట ప్రసాద్ క్లబ్ సభ్యులు బచ్చు ఉమామహేశ్వర నేత్రదాన ప్రోత్సాహకులు గాదే మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ సభ కార్డులతో మోసపోయిన రైతులకు న్యాయం



**విస్సన్నపేట,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పలు గ్రామాలలో కిసాన్ సభ సభ్యత్వం కార్డులు ఇచ్చి సబ్సిడీ ఎరువులు రుణాలు ఇచ్చేందుకు వారధిగా ఉంటామని నమ్మించారని ప్రతి కార్డుకు 200 రూపాయలు కట్టించుకున్నట్లు రామచంద్రపురం రైతుల ఆరోపించారు. తమ డబ్బులు ఇప్పించవలసిందిగా వాళ్లు వచ్చిన ఉద్యోగులపై కట్టడి చేయటంతో ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర వింగ్ జనరల్ సెక్రటరీ ఎన్ సూరిబాబు మద్దతు తెలిపి సొమ్ము రైతులకు ఇప్పించారు. ఈ విషయమై సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తి సహకార రంగానికి పునాది

## -జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం



**గుడివాడ,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** గుడివాడ అంటే కృష్ణా జిల్లా – కృష్ణా జిల్లా అంటే గుడివాడ వ్యవసాయానికి పుట్టింది పేరు గుడివాడ. ఈ నేల రైతు స్ఫూర్తి, సహకార శక్తి, అభివృద్ధికి పునాది అని మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. గుడివాడలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ కైకలూరు పామర్రు గన్నవరం నియోజకవర్గాలకు చెందిన 90 పీఏసీఎస్ అధ్యక్షులు, డైరెక్టర్లు పాల్గొని సహకార రంగ బలోపేతానికి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే దేశానికి అన్నదాత అన్న మహానేత నందమూరి తారక రామారావు స్ఫూర్తి సహకార రంగానికి పునాది. ఆయన కలల్ని నెరవేర్చడమే టిడిపి ప్రధాన ధ్యేయమని రఘురాం పేర్కొన్నారు. ఈ నేల మీద పుట్టి తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి రైతు సంక్షేమానికి మార్గదర్శకమైందని ఆయన అన్నారు. పీఏసీఎస్, సహకార బ్యాంకుల అభివృద్ధికి ఆయన రూపకల్పన చేసిన విధానాలు భవిష్యత్తులో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది అవుతాయని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిజాయితీ, పోరాటపటిమ రైతు, యువత, కార్మికులకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని రఘురాం అభినందించారు. దేశవ్యాప్తంగా సహకార రంగాన్ని పునరుజ్జీవింపజేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా కృషి పీఏసీఎస్‌లకు దిక్సూచి అవుతోందని ఆయన గట్టిగా ప్రస్తావించారు. పీఏసీఎస్‌ల అధ్యక్షులు రైతుల సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారాలు చూపడం, రుణాలు, ఎరువులు, సీడ్స్ సరఫరా, పంటల మార్కెటింగ్, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడం, డిజిటల్ రికార్డింగ్, ఆధునిక సేవల వినియోగం ద్వారా వ్యవస్థను సమర్థవంతంగా మార్చడం, సిబ్బందికి నాయకత్వం, ప్రేరణ అందించడం వంటి బాధ్యతలు నెరవేర్చాలి. పీఏసీఎస్ వ్యవస్థ బలపడితే రైతు బలపడతాడు అని రైతు బలపడితే రాష్ట్రం బలపడుతుందని అన్నారు. శిక్షణ తరగతుల చివరి రోజు సందర్భంగా పీఏసీఎస్ అధ్యక్షులకు శిక్షణ ఇచ్చిన రమణారావు కోటేశ్వర రావుకి నెట్టెం రఘురాం సన్మానించారు. ఈ సందర్భంగా గుడివాడ బ్రాంచ్ రివ్యూ మీటింగ్ లో పాల్గొని డిపాజిట్లు పెంచడంపై దృష్టి సారించాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శామ్ మనోహర్ జి.ఎం. చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధార్థ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం





**నూజివీడు,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** నూజివీడు శ్రీ భాను స్మైజ్ దంత వైద్యశాల వైద్యులు డా దేవిశెట్టి దినేష్ ఆధ్వర్యంలో నూజివీడు పట్టణంలోని సిద్ధార్థ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మారుతి మెడికల్ షాపు వారిచే దంత పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. అన్నవరం గ్రామ సచివాలయం ఉదయం '10 గం. నుండి మధ్యాహ్నం 2గం. వరకు రోగులకు పిప్పి పళ్ళు, విరిగిన పళ్లు పరీక్షలు చేశారు. పన్ను తీయకుండా రూట్ క్యాండ్ వైద్యం చేయుట, వెనీర్ ద్వారం ఫ్లోరైడ్ వల్ల రంగు మారిన పళ్లకు చికిత్స, ఏక్సిడెంట్ లో విరిగిన దవరు ఎముకలు కట్టుట, ఎత్తు మరియు వంకర పళ్లు సరిచేయుట మెటల్ మరియు సిరామిక్ క్లిప్స్ తో చికిత్స, చిగుళ్లు నుంచి రక్తం కరుట వంటి సమస్యలకు పరిష్కారం చూడబడుతుందని దంత వైద్యులు దినేష్ తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత దంత పరీక్షలు నిర్వహించి పళ్ళు శు భ్రత, పళ్ళు తీసివేయడంతో పాటు దంత సంరక్షణ సలహాలు అందించడం జరుగుతుందని తెలిపార

# బడుగు బలహీన వర్గాల పెన్నిధి శ్రీను నాయక్ సేవలు స్ఫూర్తిదాయకం

## -అఖిల భారత యాదవ మహా సంఘం సెక్రెటరీ జనరల్ వెంకట కోటయ్య



**చిలకలూరిపేట,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ భాగమైనటువంటి గిరిజన సంక్షేమ కమిటీకి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన శ్రీను నాయక్ కు జాతీయ అఖిలభారత యాదవ మహా సంఘం సెక్రటరీ జనరల్ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుల వెంకట కోట యాదవ్ ఆధ్వర్యం లో ఘన సన్మానం జరిగింది. చిలకలూరిపేట కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనుల యొక్క సంక్షేమం చేయడా నికి చూడటానికి శ్రీను నాయక్ ఈ పదవిని ఆ పార్టీ ఇచ్చినందుకు పార్టీ పెద్దలకు అభినందనలు తెలియజేస్తున్నా అన్నారు. గత 17 సంవత్సరాలుగా శ్రీను నాయక్ చిలకలూరిపేట ప్రాంతంలోనే కాక వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద బడుగు బలహీన వర్గాల యొక్క అభ్యున్నతి కోసం తనతో పాటు నడుస్తున్నారని, వివిధ కులాల, మతాల యొక్క ఐకమత్యాన్ని సాధించి ఆయా వర్గాల ఉన్నతి కోసం సమస్యల పరిష్కారం కోసం తనతో పాటు వెన్నంటి ఉన్నారని మద్దుల తెలియజే శారు. వివిధ హోదాల్లో సిపిఐ పార్టీలో పనిచేసినప్పటికీ కూడా శ్రీను నాయక్ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన శాయశక్తుల పోరాటాలు చేశారని అన్నారు. అన్నార్తులకు ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయ సహకారాలు అందించడంతో పాటు అండగా ఉంటూ వారికి ఏదైనా ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు కలిగిన సామాజిక పరువైనటువంటి ఇబ్బందులు కలిగిన తన దగ్గరికి తీసుకొని వచ్చి చర్చించిన పిమ్మట స్థానికంగా చిలకలూరిపేటలో ఉన్నటు వంటి వివిధ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల యొక్క చిరు సమావేశం నిర్వహించి సంబంధిత బాధితులకు సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. బీసీ వర్గాల వారికి ఉన్నటు వంటి సంపన్న శ్రేణి సర్టిఫికెట్ జారీ విషయంలో ఈ ప్రాంత అధికారులు ఎవరైనా అవగాహన లేని తో సంపన్న కాదని సర్టిఫికెట్ ఇవ్వడంలో అలసత్వం వహించిన ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన తామందరము ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాఖ్య ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు అవగాహన కల్పించి బాధితులకు అండగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అందులో తనతో పాటు శ్రీను నాయక్ చేసినటువంటి కృషి ఈ ప్రాంత బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు తెలియంది కాదని మద్దుల తెలిపారు.. అనేక మార్లు ఆయా వర్గాల యొక్క ఇబ్బందులను గమనిస్తూ ముందుకు సాగుతున్నామని సమసమాజ నిర్మాణంలో తమ వంతు కర్తవ్యం గా మా కమిటీ సభ్యులందరూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భవిష్యత్తులో కూడా మా ఐక్యవేదికలో ఉన్నటువంటి సభ్యులందరూ కూడా ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరుకుంటూ అటువంటి వారందరికీ కూడా మా ఐక్యవేదిక పూర్తిగా అండగా ఉంటుందని మద్దుల వెంకట కోటయ్య యాదవ్ తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, శ్రీ వేణుతుల కాటంరాజు గంగాభవాని దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, చిలకలూరి పేట ఐక్యవేదిక అధ్యక్షులు నగేష్, రాష్ట్ర బీసీ నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు లతోపాటు అనేకమంది ఐక్యవేదిక సభ్యులు పాల్గొని శ్రీను నాయక్ ను ఘన సన్మానించారు.

# అభినందనలు అందించిన తిరువూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఓ అనూష




**విస్సన్నపేట,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 124/2024 మరియు సీసీ నెంబర్ 129/2025 యు /ఎస్ 457, 380 ఐపీసీ కేసులో తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లా , సత్తుపల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన ఏ వన్ నుండి ఏ ఫోర్ మానికల వసంత రావు, పొన్నూరు రాంబాబు, మానికల రమేష్ అలియాస్ నరేష్ మరియు మానికల సురేష్ లు గుడిలో హుండీ దొంగతనం కేసులో సెప్టెంబర్ 9 వ తేదీన తిరువూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఓ అనుష కేసు దర్యాప్తును పరిగణంలోకి తీసుకొని ముద్దాయిలు ఏ వన్ కు ఒక సంవత్సరం తొమ్మిది నెలలు జైలు శిక్ష మరియు మిగిలిన ముద్దాయిలకు తొమ్మిది నెలలు జైలు శిక్ష విధించడం జరిగిందని తెలియజేశారు. ఈ కేసులో ప్రత్యేక వాదనలు వినిపించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.కె చిన్న బడేమియాను మరియు సమర్థవంతమైన దర్యాప్తు చేసి సకాలంలో ముద్దాయిలను సాక్షాదారాలతో పట్టుకొని కోర్ట్ ముందు ఉంచిన విస్సన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్ ఐ జి రామకృష్ణ సకాలంలో సాక్షులను కోర్ట్ కు హాజరుపరిచిన కోర్ట్ కానిస్టేబుల్ కె రాజును ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# జయప్రద పౌండేషన్ ఆధ్వర్యంలో కళ్ళ ఆపరేషన్



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో 9వ తారీఖున జరిగిన ఉచిత వైద్య శిబిరం కళ్ళు ఆపరేషన్ అర్హత సాధించిన వారికి నిన్న విజయవాడ లో విజయవంతంగా కళ్ళు ఆపరేషన్ చేయించుకుని వచ్చారు. పెనుగంచిప్రోలు తూర్పు బజారు జరిన వైద్యా శిబిరం లో మొత్తం 90 మందిలో 30 మంది ఆపరేషన్ చేయించుకున్నారు. ఇంకా 60 మందికి చేయవలసి వుందనీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కట్టా నరసింహారావు తెలిపారు.

# మనసున్న మారాజు మన ఎమ్మెల్యే



**విస్సన్నపేట,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రానికి చెందిన సాధుపాటి నాగేంద్రమ్మకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ ఓ సి ఐదు లక్షల రూపాయలకు తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు అందజేయడం పట్ల గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయాల కతీతంగా ఒక ప్రాణం నిలిపేందుకు శాసనసభ్యులు ఎల్ఓసి ఇవ్వడం పట్ల ఆ శ్రీనివాసులు తిరుపతి కొండపై ఉంటే ఈ శ్రీనివాసుడు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఉన్నారని సర్పంచ్ దంపతులు కొనియాడారు.

# భారతరత్న వినోబా భావే జయంతి వేడుకలు



**కృత్తివెన్ను,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** ఆచార్య వినోబా భావే జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్ర పటానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ వినోబా భావే గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు,గాంధేయవాది,మహాత్మా గాంధీజీ కి ఆధ్యాద్మిక వారసుడు అని అన్నారు.1895 సెప్టెంబర్ 11వ తేదీన మహారాష్ట్ర లోని రాయఘడ్ లో జన్మించారని,సర్వోదయ ఉద్యమం ద్వారా సామాజిక సమానత్వం,గ్రామీణ అభివృద్ధిని ప్రోత్సహించారని అన్నారు.ఆయన ఆలోచనలు సరళజీవనం,స్వావలంబన,ఆధ్యాత్మికత పై ఆధారపడ్డాయి.ఈయనచేసిన మహత్తర కార్యక్రమం భూదానోద్యమం. ఈయన భూకామందులను వ్యక్తిగతం గా కలసి వారిని ఒప్పించి కొంత భూమిని సేకరించారు.ఇలా సేకరించిన భూమిని పేదలకు పంచి పెట్టాడు. వినోబాకు 1958 లో రామన్ మెగసేసే అవార్డు,1983 భారత రత్న (మరణానంతరం)లభించాయని సూర్య ప్రకాష్ అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, యేసుబాబు,మురళీ కృష్ణ విద్యార్థులు,పాల్గొన్నారు.

# బి. సి.నేత రామరాజు మాతృ మూర్తి "దివంగత మంగమ్మ" కు బి. సి.నేతల ఘన నివాళి



**విజయవాడ, సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** విజయవాడ నగర బీసీ ప్రముఖులు అంగిరేకుల రామరాజు మాతృమూర్తి, కేంద్ర ప్రభుత్వం చే జాతీయ ఉత్తమ చలన సినీ డైరెక్టర్ గా అవార్డు పొందిన సందీప్ రాజ్ నానమ్మ దివంగత మంగమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో యాదవ, బిసి నాయకులు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సంఘం నాయకులు ఉప్పుటూరి పేరయ్య, మద్దుల కోటయ్య, రైల్వే ఓబీసీ నాయకులు బోయిన సత్యనారాయణ, లోయ శ్రీరామ క్రిష్ణ ప్రసాద్ లతో కలిసి అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

# ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ అధ్వర్యంలో వృద్ధులకు పచారీ సరుకుల వితరణ



**గుడివాడ,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :**ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో క్లబ్ లైఫ్ పాటర్న్ సభ్యులు వాకర్ బొప్పన నాగభూషణం -శాంతిల మనమరాలు దేవి జన్మదినోత్సవ సందర్భంగా వారి వితరణతో క్లబ్ పెర్మనెంట్ ప్రాజెక్ట్ లో భాగంగా బేతోలులోని శాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మరియు సింధూర్ థియేటర్ వెనుక గల కర్ల ఫౌండేషన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పచారీ సరుకులు, బియ్యం, కూరగాయలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ 204 కృష్ణాజిల్లా గవర్నర్ ఎలెక్ట్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు కోన రామారావు, కోశాధికారి చింతా దుర్గా రామకృష్ణ, బొప్పన కుటుంబరావు, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, లింగం చిట్టిబాబు, మరడాని వెంకటేశ్వరరావు, కందిపల్లి సూరి, కొమరోలు రామకృష్ణ, బత్తిన సత్యనారాయణ, సబ్బాన రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో స్మార్టు కార్డులు పంపిణీ



**అమలాపురం,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్టు కార్డులు పంపిణీ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో పండుగ వాతావరణంలో జరిగిందని జిల్లా పౌరసర ఫరాల అధికారి ఏ.ఉదయ భాస్కర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో ఎక్కడా ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేని విధంగా ఈ స్మార్టు కార్డుల ను రూపకల్పన చేసిందని రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటును కల్పించిందన్నారు.రేషన్ అక్రమాలకు పూర్తిగా చెక్ పెడుతూ రేషన్ పంపిణీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగే విధంగా ఏటీఎం కార్డు మాదిరిగా మీ స్మార్టు కార్డును డిజైన్ చేసిందన్నారు. లబ్ధిదారులు రేషన్ పొందిన వెంటనే ఆ వివరాలు ఆన్లైన్లో ప్రతిబింబిస్తాయని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులకు నూ తన సాంకేతికత ద్వారా పారదర్శకంగా, సులభంగా వేగంగా నిత్యావసర సరుకులు పొందే విధంగా ఈ కార్డులు రూపొందించబడ్డా యన్నారూ.స్మార్టు కార్డు ఆధారంగా రేషన్ పంపిణీ లావాదేవీలన్నీ డేటా ఆధారంగా నిల్వ చేసే ఏర్పాటు ఉంటుం దన్నారు. కామన్ సర్వీస్ పోర్టల్ ద్వారానే, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకునే సౌకర్యం ఉందన్నారు. పారదర్శకత అవినీతి నివారణ సకాలంలో సరుకుల పంపిణీ తక్షణ ప్రమాణీకరణ,వీటి ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా,లబ్దిదారులకు అనుకూలంగా మారిందన్నారు.

# మెడికల్ కాలేజీ లపై జగన్ పేటీఎం బ్యాచ్ విష ప్రచారమా?

**● చంద్రబాబు హయాంలోనే ఏపీలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....**



**అమరావతి,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో జగన్ తన పాలనలో వైద్య విద్యను వ్యాపార వస్తువుగా మార్చారని పకృతి వనరుల ప్రభుత్వ ఆస్తులను అమ్మినట్టే మెడికల్ సీట్లు అంగడిలో వస్తువుగా అమ్మిన ఘనుడు జగన్ అని మెడికల్ కాలేజీల మీద వైసిపి నేతలు తప్పుడు కూతలు కుస్తూ, అబద్దాల కరపత్రం సాక్షి పత్రికలో రాసిన కథనం ఫేక్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ తీవ్రంగా విమర్శించారు. అమరావతి లో గురువారం అయిన విలేకరులకు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలపై సాక్షాధారాలతో నిరూపించే ధైర్యం దమ్ము జగన్కు ఉందా ? అని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు 17 మెడికల్ కాలేజీ ఏర్పాటుచేయటం జరిగిందని విభజన జరిగిన తర్వాత 2014- 2019 లో 10 మెడికల్ కాలేజీలో కలిపి మొత్తం చంద్రబాబు నాయుడు హయాంలో 27 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు మెడికల్ కాలేజ్ కుప్పం ప్రీవియస్ మెడికల్ కాలేజీ విజయనగరం మెడికల్ కాలేజీ ఏలూరు మెడికల్ కాలేజీ మెడిసిటీ ఇన్స్టిట్యూట్ పద్మావతి మెడికల్ కాలేజ్ అనంతపురం మెడికల్ కాలేజ్ 27 మెడికల్ కాలేజీలను చంద్రబాబు హయాంలో ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. విద్యా వైద్య రంగాల్లో అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ చంద్రబాబు హయాంలో 30 ఇంజనీరింగ్ కాలేజీలను 300 కాలేజీల దాక పెంచుకుంటూ పోయారని ఆయన తెలిపారు. డీఎస్సీ ద్వారా రెండు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన నాయకుడు చంద్రన్న అని ఆయన కొనియాడారు. మెడికల్ కాలేజీలపై తమ కూటమి ప్రభుత్వం పై జగన్ తోపాటు వైసిపి నాయకులు కొందరు విష ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో జగన్ సిద్ధం సభలు పెట్టుకొని ఊరు వాడ తిరిగారు గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారు 9 కోట్ల రూపాయలకు చంద్రన్న ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజా వేదికను నిర్మాణం చేస్తే జగన్ ప్రమాణస్వీకారం చేసిన మూడో రోజు ప్రజా వేదికను కూల్చివేసి విధ్వంసాన్ని సృష్టించారని ఆయన విమర్శించారు. అందుకే రాష్ట్ర ప్రజలు మీకు ఓటు వేయటానికి సిద్ధంగా లేరని వై నాట్ 175 అని జగన్ వైసీపీ పేటీఎం బ్యాచ్ డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర ప్రజలు తెలుసుకుని జగన్ తిరస్కరించారని అందుకే చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలంతా మద్దతిచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి చేశారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జగన్ తల్లకిందుల తపస్సు చేసిన మళ్లీ అధికారం రాదని వైసీపీ కనుమరుగు అవటం ఖాయమని ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వంపై జగన్ విష ప్రచారాలు చేసిన ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని జగన్ ను తిరస్కరించారని జగన్ కు పిచ్చి పరాకాష్టకు చేరిదని జగన్ తెలుగుదేశం కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నాడని ఆయన విమర్శించారు. అందుకే రాష్ట్ర ప్రజలు జగన్ కు ఓటు వేయడానికి సిద్ధంగా లేరని తెలుసుకున్న జగన్ వై నాట్ 175 అని డ్రామాలు ఆడి పిచ్చి పరాకాష్ట చేరిగిందని ఆయన విమర్శించారు. గత ఎన్నికల ముందు జగన్ సీఎం గా వైజాగ్ లో ప్రమాణ స్వీకారం చేస్తారని హోటల్ లన్ని బుక్కయ్యాయని విషప్రచారం చేశారని ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరని జగన్ కు ముందే తెలుసునని. ఈ ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని జగన్ కి తెలిసే పిచ్చి విష ప్రచారము చేశారని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు గత ప్రభుత్వం చేసిన విధ్వంసం వినాశనం నుంచి రాష్ట్రాన్నీ కాపాడటానికి రాష్ట్ర ప్రజలంతా ఆలోచించి విజనరీ నాయకుడు చంద్రన్న ఈ రాష్ట్రాన్ని కాపాడుతాడని నమ్మిన రాష్ట్ర ప్రజలు చంద్రన్నకు పట్టం కట్టారని కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి, చంద్రబాబును ముఖ్యమంత్రి ని చేశారని ఆయన తెలిపారు. మెడికల్ కాలేజీలలోమౌలిక సదుపాయాలను వేగంగా నిర్మించడానికి, మరిన్ని వైద్య సీట్లను కల్పించడానికి పిపిపి నమూనాను అవలంబిస్తోం దని వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇంతకు ముందెన్నడూ చూడని సంక్షేమం తమ కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని ప్రజలకు వేగవంతమైన మెరుగైన చికిత్స అందించడానికి కొత్త సార్వత్రిక బీమా పథకం తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పెట్టిపోయిన ఆరోగ్యశ్రీ అప్పుల కుప్ప కూడా కూటమి ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ అసంపూర్తి పనులను వేగంగా పూర్తి చేస్తూ,పిపిపి మోడల్లో 10 కొత్త కాలేజీలను స్థాపిస్తోందని ఇవి ఛారిటబుల్ ట్రస్ట్ లేదా సెక్షన్ 8 కంపెనీల ద్వారా లాభాపేక్ష లేకుండా సేవాభావంతో నిర్వహించబడతాయని ఇందులో ఎక్కడ దోపిడీ ఉందో జగన్ రెడ్డి నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం లేదని జగన్ రెడ్డి పూర్తి చేయకుండా వదిలివేసిన కాలేజీలను ఫేజ్-1లో మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోని కాలేజీలను త్వరగా పూర్తి చేసి, మరిన్ని వైద్య సీట్లు, ఉన్నత సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి పనిచేస్తున్నామనిఆయన తెలిపారు. వైద్య విద్యకు పట్టం కట్టిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబు లేకే దక్కుతుందని ఆయన తెలిపారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి కాలంలో చంద్రబాబు రాష్ట్రానికి తెచ్చిన మెడికల్ కాలేజీలు 22 జగన్ రెడ్డి ఐదేళ్లలో తెచ్చింది కేవలం 5 మాత్రమేనని ఆయన విమర్శించారు తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ తెచ్చిన ఘనత చంద్రబాబుదేని. అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో 1986లో విజయవాడలో హెల్త్ యూనివర్సిటీని స్థాపించారని ఆయన తెలిపారు. 2015లో కేంద్రం నుంచి చంద్రబాబు ప్రతిష్టాత్మక ఎయిమ్స్ ను మన రాష్ట్రాన్ని తీసుకొచ్చారని మరి జగన్ రెడ్డి చేసింది ఏమిటి అని ఆయన ప్రశ్నించారు తగ్గలేదనీ, జగన్ ప్రభుత్వం మొత్తం 8,480 కోట్ల వ్యయంతో 17 వైద్య కళాశాలకు ఐదేళ్లలో పెట్టిన వాస్తవ వ్యయం 1,451 కోట్లు మాత్రమేనని ఇది మొత్తం ఖర్చులు 17శాతం మాత్రమేనన్నారు రాష్ట్రములో జగన్ 17 మెడికల్ కాలేజ్ తెస్తాలని ఊరు వాడ డబ్బు కొట్టి ఐదేళ్లలో కేవలం 5 కాలేజీలు తెచ్చాడని అవి అసంపూర్ణ నిర్ణయం నిర్మాణాలే గాని మిగిలాయని పునాదులు దాటలేదని కానీ సిగ్గు లేకుండా ప్రజా ప్రభుత్వంపై జగన్ రెడ్డి బురద జల్లుతున్నాడని ఆయన విమర్శించారు. 2019 నాటికి అందుబాటులో ఉన్న మెడికల్ కాలేజీలో పీజీ సీట్లు కోసం కేంద్రం ఇచ్చిన 700 కోట్ల నిధులను కొత్త కళాశాల నిర్మాణానికి మళ్లించిన జగన్ రెడ్డి ఎంబిబిఎస్ విద్యార్థులకు అన్యాయం జరిగిపోతుందని సిగ్గు లేకుండా మొసలిని కన్నీళ్లు కారుస్తున్నారని ఆయన విమర్శించారు. పీజీ సీట్ల కోసం కేటాయించిన నిధులను వాటి కోసమే వాడకపోతే ఆ సీట్లు పోతాయి అనే విషయం తెలిసి అడ్డదిడ్డంగా ముందుకెళ్ళింది నువ్వు కాదా జగన్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు. సినిమా పీజీ సీట్లు రాకపోయినా పర్వాలేదు ఎంబిబిఎస్ సీట్లు మాత్రమే వస్తే చాలు నుకున్నావా ? లేక 30 ఏళ్ల మనమే ఉంటామని ఉంటాముగా మనల్నెవరు అడుగుతారులే అనుకున్నావా? అని ఆయన విమర్శించారు. వైద్య రంగానికి బడ్జెట్లో నాలుగు శాతం కేటాయించాలని 14వ ఆర్థిక సంఘం స్పష్టం చేసిన వైసీపీ ప్రభుత్వం కేటాయించింది కేవలం ఒక్క శాతం మాత్రమే దీనికి నీ జగన్ సమాధానం ఏంటి అని ఆయన ప్రశ్నించారు జగన్ రెడ్డి నిర్లక్ష్యంతో వైద్య పరికరాల సరఫరాకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో ఏకంగా ఏఐఎంఈడీ ఆంధ్రప్రదేశ్ కి రెడ్ నోటీస్ ఇచ్చిన దుస్థితి ఇదేనా గుర్తు ఉందా? జగన్ రెడ్డి, రాష్ట్రం పరువు తీశావు కదా మర్చిపోయావా? జగన్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు. కరోనా సమయములో మాస్క్ లు అడిగినందుకు దళితుడైన డాక్టర్ సుధాకర్ కు పోలీసులతో నడి బజారులో కొట్టించి పిచ్చివాడని ముద్ర వేసి మానసికంగా వేధించి డాక్టర్ సుధాకర్ చనిపోవటానికి నువ్వు కారణం కాదా? జగన్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు. ఆరోజు డాక్టర్ పై ప్రేమ ఎటు పోయిందని జగన్ రెడ్డి ని పాతర్ల రమేష్ ప్రశ్నించారు.

# విధి నిర్వహణలో అలసత్యం వహిస్తే కఠిన చర్యలు

**● ఎన్టీఆర్ ఆరోగ్య సేవలను మరింత విస్తరించాలి ● ఏరియా హాస్పటల్లో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి లేకుంటే చర్యలు తప్పవు ● రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి**



**నూజివీడు,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** పేదలకు అందిస్తున్న ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవలు మరింత విస్తరించాలని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి సూచించారు. వైద్యులను ప్రజలు దేవుడిలా బావిస్తారని అన్నారు. అలాంటి వైద్యులు రోగుల పట్ల సోదరభావంతో పనిచేయాలని చూసించారు. ఉదయం మంత్రి వర్యులు నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్,మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు .విధినిర్వహణలో అలసత్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నా దృష్టికి డ్యూటీ డాక్టర్లు, మరియు ఇతర సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని వచ్చిందని ముక్యంగా రాత్రిపూట డ్యూటీలో ఎవరూ అందుబాటులో ఉండడం లేదని సిబ్బంది ఎవరూ సరైన సమాధానం చెప్పడం లేదని ఫిర్యాదులు అందాయని తీరు మార్చుకోపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వివిధ విభాగాల సిబ్బంది వివరాలు వారు చేసే పనులను క్షుణ్ణంగా తెలుసుకొని నిరంతరం పర్యవేక్షించాలని సూపరింటెండెంట్ కు అదేదించారు. ఓపీ విభాగాలను పరిశీలించి రోగుల నమోదు, వైద్యుల వద్దకు పంపిణీ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. రక్తనిధి కేంద్రం, సిటీస్కాన్, మలేరియా విభాగం, దంత విభాగం వంటి అన్ని విభాగాల్లో సేవలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అంతా పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించారు.సూచిక బోర్డులు సక్రమంగా లేవని వెంటనే సరిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను ఇంటి వాతావరణంలా శుభ్రంగా ఉంచాలని సూచించారు. రోగుల అవగాహన కోసం గోడలపై అతికించిన పోస్టర్ల స్థానంలో గ్లాస్ గ్లో సైన్ బోర్డ్ ల శాశ్వత సూచన బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన అత్యవసర వైద్య పరికరాలు, ఫర్నిచర్ సామగ్రిని అవసరం మేరకు మంజూరు చేస్తామన్నారు. సత్వర చికిత్స, దంత చికిత్స, వినికిడి పరీక్షలు, రక్త పరీక్ష, ఎక్షరే,ఈసీజీ వంటి విభాగాలను నిరంతరం పరిశీలించాలని రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడవలసిన బాధ్యత మీ పై ఉందని మంత్రివర్యులు ఆదేశించారు. వికలాంగులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని చూసించారు. రోగులు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేయాలని ఆదేశించారు. చిన్నారులు,వికలాంగులు,వృద్ధులు, రాకపోలభ్యం కోసం మెట్ల వద్ద ర్యాంప్ సక్రముగా నిర్వహించాలన్నారు. వాహనాల పార్కింగ్ను లోపలకు అనుమతించకుండా బయటే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో పూల మొక్కలతో సెన్సరీ గార్డెన్ను ఏర్పాటుచేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రజలంతా మెరుగైన చికిత్స పొంది సంతోషంగా తిరిగి వెల్లాలన్నారు.సింబ్బంది అంతా సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడాలన్నారు.సిబ్బంది అంకితభావంతో పని చేయాలని రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్,వైద్యులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# 15 న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయ ముట్టడి..

**-గోడ పత్రిక విడుదల చేసిన సీ.ఐ.టీ.యూ.**



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** ఈ నెల 15 తేదీన సీ ఐ టీ యూ రాష్ట్ర యూనియన్ పిలుపు మేర విజయవాడ లో నిర్వహించ నున్న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని కార్యక్రమాని జయప్రదం చేయాలని పెనుగంచిప్రోలు మండల సీ ఐ టీ యూ, యూనియన్ అధ్యక్షులు దార నాగేశ్వర రావు లు గుర-ువారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గోడ పత్రిక ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు కూలి పని చేసే పేద వర్గాల కార్మికులనీ, వారికీ వచ్చే నిధులు వారికి రాకుండా గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వాడుకుందని తిరిగి ఆ నిధులు జమ చేయాలని, మెమో నెం. 1214 ని రద్దు చేసి భవన నిర్మాణా సంక్షేమ బోర్డు ని పని చేయించాలని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని,పెండింగ్ క్లాములు లకు డబ్బులు చెల్లించాలని కోరారు. ఇప్పటి కయినా ఈ కూటమి ప్రభుత్వం లేబర్ కార్మికులకు వచ్చే బీమా ను సంక్షేమ పథకాలు వచ్చే విదంగా తగ్గు చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేస్తూ ఈ ముట్టడి కార్యక్రమం సీ ఐ టీ యూ చేపట్టిందని దార నాగేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర్ల. నరసింహారావు,పొడుగు గోపాల రావు, వీర రౌతుల తిరుపతిరావు, సముద్రాల, వెంకట్రావు,పోర్ల పూర్ణ, నంచర్ల బ్రహ్మ చారీ, చేయని సుందర రావు, బాడిశా, మహేశ్వర రావు,వరకాల. సురేష్. తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు..

# లింగగూడెం గ్రామం పై అధికారులకు ఎందుకు అంత కక్ష...?

**-ప్రశ్నిస్తున్న గ్రామ ప్రజలు**



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పరిస్థితులు మారాయి. అయినా లింగగూడెం గ్రామానికి మంచినీరు సరఫరా జరగటం లేదు. మండలంలో, గ్రామంలో అధికారులు మారారు. అయినా లింగగూడెం గ్రామానికి మంచినీరు సరఫరా జరగలేదు. వాతావరణం మారింది. మున్నేటికి వచ్చిన వరదలు తగ్గు మొహం పట్టాయి,అయినా లింగగూడెం గ్రామానికి మంచినీరు సరఫరా జరగలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీకి 15 ఫైనాన్స్ నిధులు సుమారు 30 లక్షల రూపాయల దాకా వచ్చాయి, అయినా లింగగూడెం గ్రామానికి మంచినీరు సరఫరా జరగలేదు. ఏంటి అసలు, ఏం జరుగుతుంది..? గ్రామానికి మంచినీరు రాక రెండు నెలలు గడుస్తున్న ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని, అదేమని ప్రశ్నిస్తే పంచాయతీకి నిధులు లేవని కొన్ని రోజులు, మున్నేరుకు వరదలు వచ్చాయి, పనులు చేయలేకపోతున్నామని మరి కొన్ని రోజులు చెబుతూ అధికారులు కాలం వెళ్ళ బుచ్చుతున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలంలో లింగగూడెం గ్రామం లేదా..? లింగగూడెం గ్రామ ప్రజలపై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎందుకు అంత..కక్ష..అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ...?

# పెనుమల్లి ముచ్చర్ల సొసైటీ లు జనసేనకు కేటాయింపు

**-పెండింగ్ లో చెన్నూరు**





**పెడన,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** అనుకున్నట్టుగానే పెనుమల్లి ముచ్చర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా లను(పి ఎ సి ఎస్) జనసేన పార్టీకి కేటాయించారు. పెనుమల్లికి వూసా వెంకయ్యచైర్మన్ గా పడమట రంగారావు బొల్లా పుణ్యవతి సభ్యులుగా ముచ్చర్లకు మోటేపల్లి సురేష్ చైర్మన్ గా కాగిత సాగర జంగం జూత్ర విశ్వేశ్వ రావు లను సభ్యులుగా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వ ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి రాజశేఖర్ గురువారంనాడు జారీ చేశారు. వెంకయ్య జనసేన పార్టీకి మండల అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. సురేష్ మాత్రం ఆ పార్టీలో క్రియాశీల నాయకునిగా పనిచేస్తున్నారు. ఈ రెండు కాకుండా మండలంలో చెన్నూరు కూడా జనసేనకే కేటాయిస్తారని ప్రచారం ఉంది. అయితే ఇప్పటివరకు ఆ సంఘ పాలకవర్గాన్ని ప్రకటించలేదు. ఈ లిస్టులో కూడా చెన్నూరు పేరు లేకపోవడంతో రాజకీయ విశ్లేషకులు రకరకాలుగా ఊహిస్తున్నారు. జపాన్ కి కారణం ఏంటో తెలియక జనసేన నాయకులు ఆలోచనలో పడ్డారు. వీరిద్దరిని పలువురు కూటమి నాయకులు అభినందించారు.

# విద్యార్థులు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి

**● విద్యార్థుల ఆరోగ్యమే లీ ఫార్మా లక్ష్యం ● విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి ● లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి**



**గాజువాక/విశాఖపట్నం, సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** విద్యార్థులు విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణ,ఆరోగ్యం పట్ల శ్రద్ధ,పోషకాలతో కూడిన ఆహారపు అలవాట్లు అలవం-చుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. గాజువాకలోని ఎంవీఆర్ డిగ్రీ కాలేజీలో సెప్టెంబర్ 11, 2025న విద్యార్థుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా సంయుక్తంగా నిర్వహించాయి. జాతీయ పోషకాహార మాసం 2025ను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య వనరులు, వ్యక్తిగత సంరక్షణ అందించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యం. సాధారణ తనిఖీలకు మించి, ఈ శిబిరం ఆరోగ్యానికి సంబంధించి సమగ్రమైన సేవలను అందించింది. విద్యార్థులకు ఆంత్రోపోమెట్రిక్ కొలతలు, హిమోగ్లోబిన్ పరీక్ష, శరీర కూర్పు మరియు శారీరక పరీక్షలు నిర్వహించారు. శిబిరంలోని, నిపుణులైన పోషకాహార నిపుణులతో విద్యార్థులకు వ్యక్తిగతంగా కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ నిపుణులు విద్యార్థులకు శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మానసిక శ్రేయస్సును ఎలా చూసుకోవాలో వ్యక్తిగత సలహాలను అందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవసరమైన జ్ఞానం, నిపుణులైన మార్గదర్శకత్వం లభించాయి. తద్వారా వారు ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగు వేసింది. ఈ విజయవంతమైన సహకారం, భావి తరాల ఆరోగ్యాన్ని పెంపొందించాలనే భాగస్వామ్య దృక్పథాన్ని స్పష్టంగా తెలియజేస్తుందని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా ఉద్యోగులు,సిబ్బంది , క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని , జయలక్ష్మి , పోషకాహార నిపుణురాలు మాధురి, జి.ఎన్.ఎం భాగ్యలత, ఎం.వి.ఆర్. కళాశాల కరస్పాండెంట్ రామారావు, కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ మరియు లీ ఫార్మా బృందం,తదితరులు పాల్గొన్నారు.




# నార్కోటిక్ డ్రగ్స్ సమాచారం ఉంటే తెలపండి

**-డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎం జయలక్ష్మి**




**గుడివాడ,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ డీజే వారి ఆదేశానుసారం గంజాయి మత్తు సంబంధిత మందులు వలన కలిగే దుష్ఫలితాల మీద స్థానిక ఏజికే పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల పిల్లల పాఠ్యాంశాలకు విఘాతం కలుగకుండా సాయంత్రం నాలుగు గంటలకు ఈ కార్యక్రమం చేశారు. నార్కోటిక్ డ్రగ్స్ దుష్ఫలితాల మీద సోదాహరణంగా వివరించారు. వాటికి సంబంధించిన మందులు లభ్యత గురించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు యలమంచిలి నాగేశ్వరరావు, గుళ్లపల్లి కిరణ్ బాబు లు పూర్వ అసిస్టెంట్ గవర్నర్ యలమంచిలి రెడ్డయ్య చౌదరి, ఎజికే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రరావు పలువురు సాంకేతికత విద్యార్థులు పాల్గొన్నారు.

# నీలిపూడి గ్రామంలో 25 టన్నుల యూరియా పంపిణీ...



**కృత్తివెన్ను,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామంలో గురువారం కృత్తివెన్ను మండల వ్యవసాయ అధికారి మాధురి కిరణ్ ఆధ్వర్యంలో 25 టన్నుల యూరియాను పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రతి రైతుకు యూరియా అందే విధంగా పంపిణీ జరిగింది. నీలిపూడి టిడిపి గ్రామ అధ్యక్షుడు పాశం సూరిబాబు మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా గ్రామంలో ప్రతి రైతుకు కావలసినంత యూరియాను పారదర్శకంగా ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడంలో సహకరించిన జిల్లా కలెక్టర్ బాలాజీ కి, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు, మరియు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# అధికారం ఉన్నా లేకున్నా అదే జోష్



**విస్సన్నపేట,సెప్టెంబరు 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామ వైసీపీ పార్టీ అధ్యక్షుడి ఎన్నిక కార్యక్రమంలో తిరువూరు ఏఎంసి మాజీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కలగర గ్రామపంచాయతీ నాడు అధికార పక్షంలో ఉన్న నేడు ప్రతిపక్షంలో ఉన్న అదే జోష్ తో ప్రతి కార్యకర్త ఉండే చరిత్ర ఒక్క కలగర గ్రామపంచాయతీ వైసీపీ పార్టీ అభిమానులకు మాత్రమే చెందుతుందని అన్నారు. వైయస్ జగన్మోహన రెడ్డి ఆయన ప్రజాసంకల్ప పాదయాత్రలో నవరత్న పథకాలతో పాటు గ్రామ వాలంటీర్ వ్యవస్థ అనుసంధానంగా సచివాలయ వ్యవస్థ ద్వారా వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడితులు తదితరులకు ప్రతినెల 1వ తేదీన సూర్యోదయానికి ముందే తలుపు తట్టి మరీ పింఛన్లు అందించిన ఘనత మన జగనన్న ప్రభుత్వానిదే అన్నారు. కలగర గ్రామ పార్టీ అధ్యక్షుడిగా నారగాని నాగేశ్వరరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి , జిల్లా యువజన అధ్యక్షులు దేశి రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొపూరి తిరుపతిరావు, కోటగిరి కిషోర్ బాబు స్టూడెంట్ వింగ్ సెక్రటరీ గోలి షణ్ముఖ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188